Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

శుక్రవారం FRIDAY || 10.10.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 58 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




### కోనసీమ పేలుడులో 6 మంది మృతి...

## బాబు, పవన్ దిగ్భ్రాంతి

**కోనసీమ, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ఏపీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. దీపావళి సమీపిస్తున్న తరుణంలో ఎక్కడికక్కడ టపాసుల తయారీ ఊపందుకుంది. ఈ క్రమంలో ఈ మధ్యే జిల్లాలోని రాయవరంలో ఏర్పాటు అయిన గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో బుధవారం భారీ పేలుడు సంభవించింది.

2వ పేజీ లో...



### అయోధ్యలో భారీ పేలుడు...

## ఐదుగురు మృతి

**లక్నో అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అయోధ్య సమీపంలో భారీ పేలుడు సంభవించింది. పగ్లాబారీ గ్రామంలో పేలుడు దాటికి ఇండ్లు కుప్పకూలిపోవడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు గాయపడడంతో వివిధ ఆస్పత్రులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రెస్క్యూ సిబ్బంది శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. ఘటనా స్థలానికి సమీపంలోని పలు ఇళ్ల నుంచి ప్రజలను పోలీసులు ఖాళీ చేయించారు. ఈ ఘటనపై యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



## బిఆర్ఎస్, బిజెపిలను బిసిలు క్షమించరు




**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలు కోసం న్యాయపోరాటం చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గాంధీ భవన్‌లో గురువారం సాయంత్రం మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కు మార్ గౌడ్‌లతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని హైకోర్టు చెప్పిందని, ఎన్నికలు జరపడానికి బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను చిత్తశుద్ధితో ఇవ్వడానికి ప్రయత్నం చేశామని ఆయన తెలిపారు.

2వ పేజీ లో...




### డేటా ఆధారంగానే... ప్రతి ఇంటికీ ఒక

## ప్రభుత్వ ఉద్యోగం



**పాట్నా, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** బీహార్ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష కూటమి అయిన రాష్ట్రీయ జనతా దళ్ నాయకుడు తేజస్వీ యాదవ్ ఎన్నికల ప్రచారంలో ఒక సంచలన ప్రకటన చేశారు. తమ కూటమి అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో కచ్చితంగా ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 20 రోజుల్లోనే చట్టాన్ని తీసుకొస్తామని, 20 నెలల్లో ఈ హామీని పూర్తి చేస్తామని తేజస్వీ స్పష్టం చేశారు. "బీహార్‌లో ప్రభుత్వ ఉద్యోగం లేని ఇల్లు అంటూ ఉండదు" అని ఆయన మీడియాతో చెప్పడం ఇప్పుడు రాష్ట్రరాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. "ఈరోజు మేము చారిత్రక ప్రకటన చేయబోతున్నాం. బీహార్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలో చాలా మంది తెలుసుకోవాలనుకున్నారు.

2వ పేజీ లో...

### వెలుగు చూసిన మరో...

## డ్రగ్ ఫ్యాక్టరీ



2వ పేజీ లో...

## చెలిమికి బలిమి

**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** అమెరి కా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో ఇరు దేశాల మధ్య సంబంధాల ను మరింత పెంపొందించేలా ఉండాల ని సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అమెరికాలోని హడ్సన్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వివిధ రంగాలకు చెందిన మే ధావులు, బిజినెస్ లీడర్లతో కూడిన16 మంది ప్రతినిధుల బృందం ఈ సమావేశంలో పాల్గొంది. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ఈ ప్రతినిధి బృందం భారత్‌లో పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. ఈ క్రమంలోనే గురువారం ఈ బృందం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యింది. మంత్రి శ్రీధర్‌బాబు, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎస్ రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సం జయ్ కుమార్, సిఎంఓ ముఖ్య కా ర్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవల అమెరికా పెంచిన రాయితీలు, వీసాలపై కఠిన నిబంధనలన్నీ ఆందోళన కలిగించాయని ఆయన తెలిపారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని సిఎం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ భవిష్యత్ ప్రణాళికల గురించి సిఎం రేవంత్ వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని సిఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందని, దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోందని, మన మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపంచ ప్రమాణాలకు సవాల్‌గా ఉందని సిఎం అన్నారు.

2వ పేజీ లో...

### ప్రశాంత్ కిశోర్ పార్టీ..

## అభ్యర్థులతో షాక్ ఇచ్చాడుగా!

**పాట్నా, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్ జన్ సూరాజ్ పార్టీనీ స్థాపించిన విషయం తెలిసిందే. అయితే బీహార్ ఎన్నికల కోసం తమ మొదటి అభ్యర్థుల లిస్ట్‌ను రిలీజ్ చేసి ఆశ్చర్యం కలిగించారు. ఎందుకంటే ఈ లిస్ట్‌లో మామూలు లీడర్లు కాకుండా, టెక్స్ట్‌బుక్స్ రాసిన ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లు, డాక్టర్లు వంటి ఉన్నత స్థాయి వ్యక్తులు ఉండడం ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.



2వ పేజీ లో...

### మొదటిసారి ఇండియాకు తాలిబాన్ మంత్రి..

## సమస్య ఏమిటంటే..

**న్యూఢిల్లీ, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ఆఫ్ఘనిస్తాన్ తాలిబాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తకీ వారం రోజుల ట్రిప్ కోసం ఇండియాకు వచ్చారు. యూఎన్ నుంచి స్పెషల్ పర్మిషన్ (ట్రావెల్ వేవర్) తెచ్చుకుని ఆయన రావడం పెద్ద న్యూస్. 2021లో తాలిబాన్ ఆఫ్ఘనిస్తాన్‌లో పవర్ లోకి వచ్చిన తర్వాత, ఆ గ్రూప్ నుంచి ఇంత సీనియర్ లీడర్ ఇండియాకు రావడం ఇదే ఫస్ట్ టైమ్. ఈ ట్రిప్‌లో ముత్తకీ, మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ డోవల్‌తో మీట్ అయ్యే చాన్స్ ఉంది. ఈ మీటింగ్‌ను పాకిస్థాన్‌తో సహా చుట్టుపక్కల దేశాలన్నీ చాలా జాగ్రత్తగా చూస్తున్నాయి. మీటింగ్స్ జరపడానికి ఢిల్లీ రెడీ అవుతున్నప్పటికీ, ఒక చిన్న సమస్య పెద్ద తలనొప్పిగా మారింది. అదే ఫ్లాగ్ (జెండా) డిప్లొమసీ. రూల్ ప్రకారం, ఒక ఫారిన్ లీడర్ మీటింగ్స్‌కి వస్తే, వాళ్ల దేశపు జెండాను మన జాతీయ జెండాతో పాటు వెనుక పెట్టాలి. కానీ ఇండియా ఇప్పటివరకు తాలిబాన్ గవర్నమెంట్‌ను అధికారికంగా గుర్తించలేదు. అందుకే, తాలిబాన్ జెండా (తెల్లటి క్లాత్‌పై రాసి ఉంటుంది) కు అఫీషియల్ స్టేటస్ ఇవ్వలేదు. ఢిల్లీలోని ఆఫ్ఘన్ ఎంబసీలో ఇప్పటికీ పాత ఆఫ్ఘన్ రిపబ్లిక్ జెండానే ఎగురుతోంది.

2వ పేజీ లో...



## మొదటిసారి ఇండియాకు తాలిబాన్ మంత్రి.. సమస్య ఏమిటంటే..

**1వ పేజీ తరువాయి**

ఈ జెండా మ్యాటరే ఇప్పుడు పెద్ద ఇష్యూ అయ్యింది. గతంలో మన అధికారులు దుబాయ్‌లో ముత్తకీని కలిసినప్పుడు, బ్యాక్‌గ్రౌండ్‌లో ఏ జెండా పెట్టకుండా ప్రాబ్లమ్‌ను తప్పించుకున్నారు. కానీ ఈసారి మీటింగ్ ఢిల్లీలో, అది కూడా చాలా హై-ప్రొఫైల్ లెవల్‌లో జరుగుతోంది కాబట్టి, అధికారులు ఏం చేయాలనే కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. ఒకవేళ తాలిబాన్ జెండాను పెడితే, దానిని గుర్తించినట్లు అవుతుంది. పెట్టకపోతే, డిప్లొమాటిక్ రూల్స్ బ్రేక్ చేసినట్లు అవుతుంది. గతంలో ఇండియా ఆఫ్ఘనిస్తాన్ ఫ్రెండ్లీగా ఉండేవి. ఉగ్ర జ్వాలతో తాలిబాన్ వచ్చాక ఇండియా ఎంబసీని మూసేసింది, కానీ తర్వాత ట్రేడ్, మెడికల్ సాయం కోసం చిన్న మిషన్‌ను మళ్లీ ఓపెన్ చేసింది. ముత్తకీ ఈ ట్రిప్‌కి రావడం అంటే, తాలిబాన్‌తో సంబంధాలను ఒక కొత్త లెవెల్‌కు తీసుకెళ్లడానికి ఇండియా ట్రై చేస్తుందని అర్థం. ఆఫ్ఘనిస్తాన్ గడ్డను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదానికి వాడకూడదని ఇండియా కండిషన్ పెడుతోంది. మొత్తానికి, ముత్తకీ పర్యటన చాలా ఇంపార్టెంట్. జెండా సమస్యను పక్కన పెడితే, ప్రాంతీయ భద్రత, టెర్రరిజం వంటి కీలక విషయాలపై ఇండియా చర్చించనుంది. ఈ దౌత్యపరమైన బ్యాలెన్సింగ్‌ను ఇండియా ఎలా హ్యాండిల్ చేస్తుందనేది ఇక్కడ మెయిన్ పాయింట్. తాలిబాన్ వైపు నుంచి ఇంత సీరియస్ ఎంగేజ్‌మెంట్ రావడం అనేది రీజనల్ పాలిటిక్స్‌ను కచ్చితంగా మార్చబోతోందని నిపుణులు చెబుతున్నారు.

## డేటా ఆధారంగానే... ప్రతి ఇంటికీ ఒక ప్రభుత్వ ఉద్యోగం

**1వ పేజీ తరువాయి**

20 ఏళ్లుగా ఉన్న ఈ ప్రభుత్వం నిరుద్యోగం అతిపెద్ద సమస్య అని ఎప్పుడూ గుర్తించలేదు" అని తేజస్వీ యాదవ్ అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. పాలక కూటమి అయిన జేడీయూ, బీజేపీలు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, కేవలం నిరుద్యోగ భృతిని మాత్రమే హామీ ఇస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. తమ హామీని ఎవరూ కేవలం ఉత్తి మాటలు అనుకోవద్దని, ఇది సాధ్యమేనని తేజస్వీ ధీమా వ్యక్తం చేశారు. తాము ఈ హామీని పక్కా డేటా ఆధారంగానే ఇస్తున్నామని తేజస్వీ యాదవ్ తెలిపారు. "ప్రభుత్వ ఉద్యోగం లేని బీహార్ కుటుంబానికి కొత్త చట్టం ద్వారా ఉద్యోగం ఇస్తాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 20 రోజుల్లోనే ఈ చట్టాన్ని తీసుకొస్తాం. ఆ తర్వాత 20 నెలల్లోనే ప్రతి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉండేలా చూస్తాం" అని ఆయన డెడ్‌లైన్‌తో సహా వివరించారు. ఈసారి బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తమ పార్టీ సామాజిక న్యాయంతో పాటు ఆర్థిక న్యాయం కూడా చేస్తుందని ఆయన అన్నారు. బీహార్ అసెంబ్లీలోని 243 సీట్లకు నవంబర్ 6, నవంబర్ 11 తేదీలలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇక మరోవైపు, ఈ ఎన్నికల సమయంలో అధికార కూటమి (ఎన్డీఏ) కొత్తగా ఎలాంటి హామీలు ఇవ్వడానికి వీల్లేదు, ఎందుకంటే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమల్లో ఉంది. ఈ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న తేజస్వీ యాదవ్ ఇలాంటి భారీ హామీని ప్రకటించడం రాజకీయంగా అధికార పార్టీని ఇరుకున పెడుతోంది. తమ పార్టీ ప్రకటించిన అంశాలను కూడా వాళ్లు కాపీ కొడుతున్నారని తేజస్వీ ఆరోపించారు. ఇక, యువతను, నిరుద్యోగులను ఈ హామీ ఎంతవరకు ఆకర్షిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## బిఆర్ఎస్, బిజెపిలను బిసిలు క్షమించరు

**1వ పేజీ తరువాయి**

2018లో బిఆర్ఎస్ ప్రభు త్వం రిజర్వేషన్ కటాఫ్ 50శాతం చేస్తూ చట్టం చేసిందని, ఓబిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని ఆనాటి ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ఈరోజు బిఆర్ఎస్, బిజెపి తమపై నిందలు వేస్తుందని, ప్రజలు అమాయకులు కాదని ఆయన అన్నారు. బిసి సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను క్షమించరని స్పష్టం చేశారు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఎలా ఇస్తారని ఆనాడు కోర్టు చెప్పిందని, జిఓ9 ను తీసుకురావడానికి సిపెక్ సర్వే చేశామని, సైంటిఫిక్‌గా సర్వే చేసి వాటిని బిల్లు రూపంలోకి తెచ్చామని, ఎక్కడా పొరపాటు జరగకుండా సర్వే చేశామని ఆయన తెలిపారు.

తాము సభలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. బిజెపి బిల్లులు ఆపుతుందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేశారని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బిసిల నోటికాడి ముద్ద లాక్కున్నాయని, ఆ రెండు పార్టీలు కూడ బలుక్కొని అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. వారా మా చిత్తశుద్ధిని ప్రశ్నించేదని డిప్యూటీ సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ మూడు నెలలుగా బిల్లుల గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టేనని అందుకే జిఓ ఇచ్చామని ఆయన తెలిపారు. సర్వేలో కూడా పాల్గొనని పార్టీలు ఈరోజు మాట్లాడుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు వారిని క్షమించరని ఆయన తెలిపారు. రిజర్వేషన్‌ల కోసం న్యాయ స్థానాల్లో, రాజకీయంగా పోరాటం చేస్తామని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం తాము ధర్నా చేసినప్పుడు బిఆర్ఎస్, బిజెపిలు ఎక్కడికి వెళ్లాయని, ఢిల్లీకి ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోర్టులను, చట్టాలను నమ్ముతుందన్నారు. కచ్చితంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేస్తామని ఆయన తెలిపారు. హైకోర్టులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు తీర్పు డాక్యుమెంట్ కాపీ వచ్చిన తరువాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నోటికాడి ముద్దనులాగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చిత్తశుద్ధితో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందని అందులో భాగంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ కాబ్ లిమిట్ పెడుతూ చట్టం చేసిందని, అడుగడుగునా బిసిలను బిఆర్ఎస్ అణగదొక్కిందని ఆయన ఆరోపించారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి ఆదిశగా ముందుకు పోతున్నామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సంవత్సరంన్నర కాలంగా ఎన్నికలు జరగాల్సి ఉన్నా రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. సిఎం, మంత్రులంగా ఢిల్లీ వెళ్లి ధర్నా చేశామని, బిసి సంఘాలు, కుల సంఘాలు ధర్నా చేస్తే బిజెపి, బిఆర్ఎస్‌లు ఎందుకు చేయలేదని పిసిసి అధ్యక్షుడు ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు విహెచ్ హైకోర్టు లో ఇంప్లీడ్ అయితే బిజెపి, బిఆర్ఎస్ నేతలు ఏ ఒక్కరు ఆ కేసులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదని పిసిసి అధ్యక్షుడు ప్రశ్నించారు. బిసిలకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్న ఆ పార్టీలు చరిత్రలో ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన ఆరోపించారు.

## సానుకూల నిర్ణయాలతోనే...చెలిమికి బలిమి

**1వ పేజీ తరువాయి**

జీఎస్‌డిపి, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందని, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సిఎం రేవంత్ అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గేమ్-ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజనల్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఎపిలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ నుంచి అటు చెన్నై వరకు, ఇటు హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామని, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు ఆయన చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. 30 వేల ఎకరాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయని, మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని, ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలన్న ఆకాంక్షను సిఎం రేవంత్ వ్యక్తం చేశారు. 'చైనా+1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా నిలుస్తుందని, అటువంటి భవిష్యత్తు ప్రణాళికలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏఐ యూనివర్శిటీని ఏర్పాటు చేసే దిశగా**

హైదరాబాద్‌లో ఏఐ సిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. ఏఐ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్న ప్రణాళికతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి అన్నారు. ఇప్పటికే పేరొందిన కంపెనీలు హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాసిటీ సెంటర్స్ ఏర్పాటు చేశాయని, వీటిని గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్‌లో ప్రధాన వాటాను సరఫరా చేశాయని, స్వదేశీ కంపెనీలను మరింతగా పెంపొందించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నా యన్నారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ.. అభ్యర్థులతో షాక్ ఇచ్చాడుగా!

**1వ పేజీ తరువాయి**

మొత్తం 51 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో క్లీన్ ఇమేజ్ ఉన్నవారికే కిశోర్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఈ అభ్యర్థుల ఎంపికలో కిశోర్ చేసిన ప్రయోగం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కుమ్హార్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ప్రముఖ గణిత శాస్త్రవేత్త కేసీ సిన్హా పట్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. ఆయన రాసిన లెక్కల పుస్తకాలను బీహార్‌తో పాటు చాలా రాష్ట్రాల్లో తరతరాలుగా ఫాలో అవుతున్నారు. అలాగే, మంఝీ నుంచి సీనియర్ అడ్వకేట్ వైబీ గిరి పోటీ చేస్తున్నారు. పట్నా హైకోర్టులో సీనియర్ లాయర్‌గా, కేంద్ర ప్రభుత్వ కేసులకు అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా కూడా ఆయన పనిచేశారు.

ముజఫర్‌పూర్ సీటు నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ అమిత్ కుమార్ దాస్ కూడా మెడికల్ కాలేజీలో చదివి, గ్రామీణ ప్రాంతాలకు హెల్త్ ఫెసిలిటీస్ అందించడానికి తన భార్యతో కలిసి ఒక హాస్పిటల్‌ను నడుపుతున్నారు. ఈ విధంగా డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్‌కు పెద్దపీట వేస్తూ, రాజకీయాల్లోని అవినీతికి చెక్ పెట్టాలనే ఉద్దేశాన్ని కలిగి ఉన్నట్లు ప్రశాంత్ కిశోర్ ఇదివరకే చెప్పారు. ఇక ఈ లిస్ట్ ద్వారా క్లియర్‌గా అ సందేశం అందుతుందో లేదో చూడాలి. రిలీజ్ చేసిన లిస్ట్‌లో మతం, సామాజిక వర్గాల బ్యాలెన్స్ కూడా కనిపించిందని పార్టీ వర్గాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ లిస్ట్‌లోని అభ్యర్థుల్లో 16 శాతం మంది ముస్లింలు కాగా, 17 శాతం మంది అతి వెనుకబడిన వర్గాలకు చెందినవారు ఉన్నారని చెబుతున్నారు. సామాజిక న్యాయంతో పాటు, విద్యావంతులను, క్లీన్ ఇమేజ్ ఉన్నవారిని ముందుకు తీసుకురావాలనేది జన్ సూరాజ్ పార్టీ మెయిన్ గోల్ అని ప్రమోట్ చేస్తున్నారు.

అయితే, ఈ మొదటి లిస్ట్‌లో ప్రశాంత్ కిశోర్ పేరు లేకపోవడం ఆయన పోటీ చేస్తారా లేదా అనే సస్పెన్స్‌ను కొనసాగించింది. గతంలో ఆయన ఆర్జేడీ కంచుకోట అయిన రఘోపూర్ నుంచో లేదా తన సొంత నియోజకవర్గం కర్గర్ నుంచో పోటీ చేస్తానని చెప్పారు. అయితే, కర్గర్ సీటు నుంచి నితేశ్ రంజన్ ను ప్రకటించారు. దీనిబట్టి చూస్తే, తేజస్వీ యాదవ్ సీటు అయిన రఘోపూర్ నుంచే కిశోర్ పోటీ చేసే ఛాన్స్ ఎక్కువ ఉందని తెలుస్తోంది. మొత్తంగా, మాస్ అప్పీల్ ఉన్న లీడర్లకు కాకుండా, ప్రొఫెషనల్స్‌కు, నిపుణులకు పెద్దపీట వేయడం ద్వారా, ప్రశాంత్ కిశోర్ ఈసారి బీహార్ ఎన్నికల కథనాన్ని కొత్తగా రాయడానికి ట్రై చేస్తున్నారని అర్థమవుతోంది. మరి ఈ 'క్లీన్ ఇమేజ్' టీమ్‌ను బీహార్ ప్రజలు ఎంతవరకు ఆదరిస్తారో వేచి చూడాలి.

## కోనసీమ పేలుడులో 6 మంది మృతి... బాబు, పవన్ దిగ్భ్రాంతి

**1వ పేజీ తరువాయి**

ఈ ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. వీరిలో నలుగురు మహిళలు ఉన్నారు. కంపెనీ యజమాని సత్తిబాబు మరణించిన వారిలో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.... బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు జరిగినప్పుడు 40 మంది కార్మికులు ఉన్నారు. ఈ పేలుడులో ఈ కేంద్రం గోడ కూలిపోయింది. ఈ శిథిలాల కింద మరికొంత మంది ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పేలుడులో గాయపడ్డవారిని అనపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉంటే..వారం క్రితమే పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఈ కేంద్రాన్ని పరిశీలించి అన్ని రక్షణ చర్యలు సరిగ్గానే ఉన్నట్టు నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక ఇచ్చిన వారానికే అందులో పేలుడు సంభవించడం గమనార్హం. ఈ ఘటనపై అటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం తెలిపిన చంద్రబాబు ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. ఇక ఈ ఘటన తనను కలచివేసిందని పవన్ అన్నారు. బాధితులు భయపడాల్సిన అవసరం లేదని, కూటమి సర్కారు వారిని అన్నిరకాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## వెలుగు చూసిన మరో... డ్రగ్ ఫ్యాక్టరీ

**1వ పేజీ తరువాయి**

**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా మాదకద్రవ్యాలపై ఈగల్ టీం ఉక్కుపాదం మోపు తోంది. ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేస్తోంది. ఈ క్ర మంలో హైదరాబాద్‌లోని జీడిమెట్లలో 220 కి లోల ఎఫెడ్రిన్ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చే సుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ. 72 కోట్లు, మన దే శంలో దాదాపు 10 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. కేసులో నలుగురు నిందితులు శివరామకృష్ణ పరమ వర్మ, దంగేటి అనిల్, ముసిని దొరబాబు, మద్దు వెంకట కృష్ణారావులను అరెస్టు చేయగా, ఎం.ప్రసాద్ అనే మరో నిందితుడు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడిం చారు. హైదరాబాద్‌లో ప్రముఖ రసాయన పరిశ్రమలలో డ్ర గ్స్ తయారు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎఫెడ్రిన్ తయారీకి బిగ్ స్కేల్ కెమికల్ యూనిట్ వినియోగిం చినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్ తయారీలో ప్రధాన నిందితుడుగా శివ రామకృష్ణ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ప్రధాన నిందితుడు శివ రా మకృష్ణ పరమ వర్మ, అనిల్ కాకినాడకు చెందిన వారు. దొరబాబు ఎపిలోని తూర్పు గోదావరికి చెందినవాడు. మద్దు వెంకట కృష్ణారావు తిరుపతిలోని సూళ్లూరుపేటకు చెందినవాడు. 1995-96 మధ్య కాలంలో నెల్లూరులోని ప్రభుత్వ ఐటి ఐ కళాశాలలో వెల్డింగ్‌లో ఐటిఐ చేశాడన్నారు. 2011లో తన సోదరుడు ప్రసాద్‌తో కలిసి జీడిమెట్ల దూలపల్లిలో సాయి టెక్నో ఇంజనీర్స్‌ను స్థా పించాడని, 2019లో తన సోదరుడు ప్రసాద్‌తో కలిసి ఐడీఏ బొల్లారంలో పీఎన్‌ఎం లైఫ్ సైన్సెస్‌ను స్థాపించాడని తెలిపారు. సాయి టెక్నో ఇంజనీర్స్‌లో వారు రియాక్టర్లు, కండెన్సర్లు, రిసీవర్లు, స్టోరేజ్ ట్యాంకులు వంటి రసాయన పరికరాలను తయారు చేస్తారని, పీఎన్‌ఎం లైఫ్ సైన్సెస్‌లో వారు ఇతర కంపెనీలకు కెమికల్ జాబ్ వర్క్‌లు చేస్తారన్నారు.

**డ్రగ్స్ తయారు చేసిందిలా...!**

ప్రధాన నిందితుడు శివ రామకృష్ణ పరమ వర్మ డిసెంబర్ -2024 నెలలో స్నేహితుడు స్వామితో కలిసి బొల్లారం ఐడిఎ, పిఎన్‌ఎం లైఫ్ సైన్సెస్ అనే ఫ్యాక్టరీకి వెళ్లి ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేస్తున్న నిందితుడు అనిల్‌తో పరిచయం పెంచుకున్నాడన్నారు. ఆ తర్వాత శివ రామకృష్ణ పరమ వర్మ, అనిల్ సుచిత్ర సమీపంలోని రాగా బార్ అండ్ రెస్టారెంట్‌లో రెండు మూడు సార్లు కలుసుకుని ఎఫెడ్రిన్ మందు తయారీ గురించి చర్చించారని తెలిపారు. అందుకు ప్రతిఫలంగా డబ్బు ఇస్తామని శివ రామకృష్ణ పరమ వర్మ ఆఫర్‌తో ఆకర్షితుడైన అనిల్ తన కంపెనీ యజమానులు/సహ నిందితులు వెంకట కృష్ణా రావు, ప్రసాద్‌లతో ఆఫర్ గురించి చర్చించాడన్నారు. శివ రామకృష్ణ పరమ వర్మ తమ ప్రాంగణంలో ఎఫెడ్రిన్ తయారీకి భారీ డబ్బు చెల్లిస్తుండటంతో యజమానులు వెంకట కృష్ణారావు, ప్రసాద్ ఆఫర్‌కు అంగీకరించి ఉత్పత్తిని కొనసాగించమని అనిల్‌ను ఆదేశించారన్నారు. డిసెంబర్-2024 చివరి వారంలో శివ రామకృష్ణ పరమ వర్మ అనిల్‌కు ఎఫెడ్రిన్‌ను ఎలా తయారు చేయాలో ఒక ఫార్ములాను అందించాడని తెలిపారు. టోలుయిన్, బ్రోమిన్, అసిటోన్ వంటి ముడి పదార్థాలను సరఫరా చేశాడన్నారు. ఆన్‌లైన్, బ్యాంక్ బదిలీల ద్వారా రూ.8 లక్షల నగదును కూడా బదిలీ చేశాడని తెలిపారు.

ఆ డబ్బుతో అనిల్ మిగిలిన ముడి పదార్థాలను అంటే సోడియం హైడ్రాక్సైడ్ ఫ్లేక్స్, హైడ్రోక్లోరిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సోడియం బోరో హైడ్రైడ్‌లను కొనుగోలు చేశాడని, శివ రామకృష్ణ పరమ వర్మ అందించిన ఫార్ములా ఆధారంగా అనిల్ ప్రక్రియను పూర్తి చేశాడని తెలిపారు. మూడు దశల ప్రాసెసింగ్ తర్వాత తుది ఉత్పత్తి ఎఫెడ్రిన్ సిద్ధం చేశారన్నారు. ఈ విధంగా వారు దాదాపు 220 కిలోల ఎఫెడ్రిన్ మాదకద్రవ్యాన్ని సంపాదించి హైదరాబాద్‌లోని జీడిమెట్లలోని స్ప్రింగ్ ఫీల్ కాలనీలోని సాయి దత్తా రెసిడెన్సీలోని శివ రామకృష్ణ పరమ వర్మ నివాస ఫ్లాట్‌లో పడేశారన్నారు. నిందితులు శివ రామ కృష్ణ పరమ వర్మ, అనిల్, వెంకట కృష్ణారావు, ప్రసాద్‌లు అవసరమైన కొనుగోలుదారులను పొందడంలో అనిల్ స్నేహితుడు దొరబాబు సహాయం కోరినట్లు పోలీసులు తెలిపారు.

## నవీన్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన దొడ్డ నగేష్



**ఖమ్మం, అక్టోబర్ 09 (సూర్య సేన) :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ. నగేష్.



## పవన్ టూర్‌తో ఉప్పాడకు ఊపిరొచ్చినట్టే!

**అమరావతి, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** నిజమే. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేస్తున్న నిర్మాణాత్మక అడుగులతో ఉప్పాడకు ఊపిరి వచ్చేసినట్టే. అదేదో ఏడాదో, రెండేళ్లో కాదు... శాశ్వతంగా ఉప్పాడ సమస్యకు పరిష్కారం లభించినట్టేనన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దాదాపుగా నెల రోజుల క్రితం ఉప్పాడలో పడిపోయిన కొబ్బరి తోటలను తాను అక్టోబర్ 9న పరిశీలిస్తానని పవన్ గత నెలలోనే ప్రకటించారు. ఆ ప్రకటన మేరకు పవన్ గురువారం కోనసీమ పరిధిలోని ఉప్పాడలో పర్యటించనున్నారు. అనంతరం ఆయన తన సొంత నియోజకవర్గం పిఠాపురంలోనూ పర్యటిస్తారు. ఏటా వర్షాకాలంలో ఉప్పాడ తీరంలోకి సముద్రపు ఉప్పు నీరు చేరిపోతోంది. ఫలితంగా అక్కడి నీరంతా ఉప్పు నీరుగా మారిపోతోంది. ఇక ఈ ఏడాది అయితే భారీ వర్షాలు, వరదలకు ఉప్పాడ తీరంలోని కొబ్బరి తోటలు, ఇతర వాణిజ్య పంటలన్నీ నేలకూలాయి. ఈ తరహా పరిస్థితి ఏళ్ల తరబడి తరచూ కనిపిస్తున్నదే. అయితే ఏ ఒక్క నాయకుడు కూడా ఈ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదు.

అయితే ఈ ఏడాది రైతులు విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేయగా... పవన్ వెంటనే స్పందించారు. ఉప్పాడ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని అన్నదాతలకు మాటిచ్చారు. మాటిచ్చి మరిచిపోయే నేతలున్న ఈ కాలంలో పవన్ తన పర్యటనకు ముందే అసలు ఉప్పాడ సమస్య పరిష్కారానికి ఏఏ చర్యలు తీసుకోవాలన్న విషయాన్ని నిగ్గు తేల్చేందుకు ఏకంగా ఓ కమిటీనే ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో వ్యవసాయ, సాగునీరు, పర్యావరణ, వాతావరణ శాఖలు, కాలుష్య నియంత్రణ మండలి, కొబ్బరి పరిశోధన సంస్థ ప్రతినిధులను నియమించారు. ఈ కమిటీ ఇప్పటికే ఉప్పాడలో అవిశ్రాంతంగా పర్యటించి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు చర్యలను సిద్ధం చేసినట్టు సమాచారం. ఇక పవన్ పర్యటన విషయానికి వస్తే.. గురువారం ఉదయం నేరుగా ఉప్పాడ తీరం చేరుకునే పవన్ అక్కడ నాశనమైన కొబ్బరి తోటలను పరిశీలిస్తారు. అనంతరం సముద్రంలో బోటులో ప్రయాణిస్తూ అక్కడి పరిస్థితులను పరిశీలిస్తారు. ఆ తర్వాత ఉప్పాడలోనే ఆయన అన్నదాతలతో మాట్లాడతారు. ఉప్పాడ సమస్య పరిష్కారానికి తీసుకోబోయే చర్యలను కూడా ఆయన వారికి వివరిస్తారు. అనంతరం పిఠాపురం వెళ్లనున్న పవన్ అక్కడ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

## బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు మాన్య శ్రీ కాన్షిరాం కి ఘనమైన నివాళి



**ఖమ్మం, అక్టోబర్ 09 (సూర్యసేన) :** బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 19వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పట్టణం నందు పార్టీ కార్యకర్తలతో సెమినార్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు . ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో అత్యున్నత రాజకీయ వ్యూహకర్త , బాబాసాహెబ్ అంబేద్కర్ రాజకీయ సిద్ధాంతాన్ని తన రాజకీయ పని విధానంతో ఆచరణలోకి తెచ్చి , అట్టడుగు ప్రజల అధికారానికి బాటలు వేసిన మహా నాయకుడు , వేల సంవత్సరాలుగా పీడిత జన సమూహాలను అణిచివేస్తున్న కులాధిపత్య రాజకీయాలను ఎదిరించి కులాన్ని కులంతోనే అంతం చేయాలని చిన్న చిన్న కులాలను సమీకరించి బహుజన శక్తిగా మలచిన మహానేత , బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మాన్య శ్రీ కాన్షిరాం అని అన్నారు



.బహేన్ కుమారి మాయావతి నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు ఎం.పుల్లయ్య , అయితగాని శ్రీనివాస్ గౌడ్ , పల్లెపొంగు విజయ్ కుమార్ , కర్రీ కృష్ణ , వేల్పుల రామయ్య , మిర్యాల నాగరాజు , ఎం నాగేశ్వరరావు , రమేష్ యాదవ్ , బుర్ర ఉపేందర్ , కారుమంచి నాగరాజ్ , దారెల్లి రమేష్ , రాజశేఖర్ , నల్లగట్ల సతీష్ , పూలే కోటయ్య , అర్జున్ , శంకర్ , బంక వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

## ఎన్ని స్థానాల్లోనైనా నామపత్రాలు.. పోటీ మాత్రం ఒకే చోట

**హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేసేవారు ఒకే స్థానాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. వివిధ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసుకునే వీలున్నా చివరికి ఒకే స్థానాన్ని ఎంచుకొని మిగిలిన చోట్ల ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. లేదంటే అన్నీ తిరస్కరణకు గురవుతాయి. అభ్యర్థులు ఒకసారి డిపాజిట్ రుసుం చెల్లించి నాలుగు సెట్ల నామపత్రాలు దాఖలు చేసుకోవచ్చు. జడ్పీటీసీ స్థానానికి పోటీచేసే అభ్యర్థులు మున్సిపాలిటీలు మినహాయించి జిల్లాలో ఏదైనా జడ్పీటీసీ స్థానం పరిధిలో ఓటుహక్కు కలిగి ఉండాలి. ఎంపీటీసీ అభ్యర్థి సంబంధిత మండల పరిషత్ పరిధిలోని ఏదైనా ఎంపీటీసీ స్థానంలో ఓటరుగా నమోదై ఉండాలి.

## ఏపీ మాదిరి తెలంగాణలో కూడా ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి



**పాలకీడు ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి గురువారం ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఏపీ మాదిరిగా తెలంగాణలో కూడా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ లను యజమానులను ప్రభుత్వ ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఎన్నికల సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు ఆటో డ్రైవర్లకు మరియు క్యాబ్ డ్రైవర్ల కు జీవిత భద్రత కల్పిస్తామని నేటి ప్రభుత్వం వాగ్దానం చేసి ఉన్నదని కానీ అట్టి వాగ్దానాన్ని విస్మరించడం వల్ల రాష్ట్ర లోని ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నదని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన గుర్తుచేశారు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ%శీ% అనేక వాగ్దానాలు చేసినదని గత ప్రభుత్వాధినేత మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందనే వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం కోసం తగు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా మహిళలకు 2500 ఇస్తామని విద్యార్థినులకు ఎలక్ట్రికల్స్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నెలకునాలుగు వేల పింఛన్ అందిస్తామన్న అనేక వాగ్దానాలు పెండింగ్లో ఉన్నాయని అయితే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్న నేపథ్యంలో కనీసం ఒక్కటొక్కటిగా నైనా ప్రభుత్వాది నేతలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే దిశగా ప్రయాణం కొనసాగిస్తే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు కలిగేలా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు ఎన్నికల వ్యూహకర్తలు అనేక సూచనలు చేస్తారని వాటిని పరిగణలోకి తీసుకొని అలవిమాలిన వాగ్దానాలు చేస్తే మొదటికే మోసం వస్తుందని విషయాన్ని అన్ని పార్టీల నాయకులు గమనంలో ఉంచుకోవాలని. కేరళ ప్రభుత్వం మాదిరిగా పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు చేరువవుతుంది తప్ప, తప్పుడు వాగ్దానాలతో కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు కానీ అందరినీ ఎల్లకాలం మోసం చేయలేమనే విషయాన్ని బూర్జువా పార్టీలు గమలలో ఉంచుకోవాలని ఆయన హితవు పలికారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదానం...



**కోదాడ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్యసేన) :** మండలంలోని నల్లబండగూడెం గ్రామ సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం పెద్దమోదుగుపల్లి గ్రామానికి చెందిన దాతలు కనగాల కోటయ్య%-%తులసమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన దాతలు ముందుగానే పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోటయ్య%-%తులసమ్మ దంపతులు, వారి కుమారుడు పుల్లారావు%-%రజిని, లహరి, అల్లుడు రవితేజ, శ్రావణి, ఆర్వీ లు దాతలుగా వ్యవహరిస్తూ అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, రమేష్, రామారావు, సుబ్బారావు, గురవయ్య, ఏదులాపురం శ్రీనివాస్‌రావు, సాయి శర్మ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో అడుగడుగునా కాంగ్రెస్ కు బ్రహ్మరథం

**- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ సిద్దేశ్వరాచారి**

**రంగారెడ్డి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రసవత్తరంగా మారిన సమయంలో జూబ్లీహిల్స్ లో అడుగడుగునా కాంగ్రెస్ పార్టీకి ఘనస్వాగతం లభించిందని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ సిద్దేశ్వర చారి మా ప్రతినిధికి తెలిపారు. గురువారం ఆయన మా ప్రతినిధితో మాట్లాడుతూ, రహమత్ నగర్ బస్తీ నుండి ప్రారంభమై జూబ్లీహిల్స్ సొసైటీ వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ మహిళల మంగళహారతులతో పూల వర్షం కురిపించారనిఅన్నారు .ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాల అమలు తీరుపై జూబ్లీహిల్స్ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు అని సిద్దేశ్వర చారి ఆనందం వ్యక్తం చేశారు. మాకు పది సంవత్సరాలుగా అందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పుడు వచ్చాయని మా ఇంటి ఆడపడుచులకు నెలకు 2500 ఆదా అవుతున్నాయని హర్షం వ్యక్తం చేయడం తన దృష్టిని ఆకర్షించిందని అన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే ఈ కాలనీ వైపు కన్నెత్తి చూడలేదని పది సంవత్సరాలు అధికారం అనుభవించారు కానీ జూబ్లీహిల్స్ సమస్యలు పట్టించుకోలేదని ఇప్పుడు వచ్చిన మార్పు మా ఓటుతో మరింత బలోపేతం అవుతుందని, బోరబండ ప్రాంతానికి చెందిన యువతరం కాంగ్రెస్ కెతమ మద్దతును ప్రకటించిందని ఆనందం వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి గతంలో బలమైన పట్టు ఉన్న ప్రాంతాలలో కూడా కాంగ్రెస్ కి మెజార్టీ వచ్చిందని లభిస్తున్న అనూష స్పందన, తమను ఆశ్చర్యపరుస్తోందని జూబ్లీహిల్స్ సొసైటీలోని ఉన్నత వర్గాల నుంచి కూడా, కాంగ్రెస్ పార్టీకి సానుకూల సంకేతాలు వెలబడుతున్నాయని నగరంలో రోడ్ల అభివృద్ధి మెరుగైన,



శాంతి భద్రతల విషయంలో కొత్త ప్రభుత్వం చేస్తున్న కృషిని గమనిస్తున్నామని స్థానికులు చెప్పినట్లు, సిద్దేశ్వర చారి తెలిపారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన రియల్ ఎస్టేట్ వివాదాలు గత పాలకుల నిరంకుశం నుంచి విముక్తి లభిస్తుందని నమ్మకం ఉందని సొసైటీలోని ప్రతినిధులు అభిప్రాయపడ్డారని అన్నారు. భారత రాష్ట్ర సమితి పాలకుల ప్రతినిధులు అహంకారపుకోటను ఈ ఎన్నికల్లో బద్దలు కొడదామని జూబ్లీహిల్స్ కేవలం సంపన్నుల ప్రాంతమే కాదని ఇక్కడ నివసించే ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందించేలా పనిచేస్తామని మీ ప్రేమ అభిమానాలే మాకు అపారమైన బలాన్ని ఇస్తాయనిఉద్వేగంగా మాట్లాడడం ఆనందం కలిగించింది అని సిద్దేశ్వర ఆచారి తెలిపారు . ఈ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా అగ్రనాయకత్వాన్నిరంగంలోకి దిగడం ఖాయమని ఈ జన ప్రభంజనాన్ని చూస్తుంటే పదేళ్ల తర్వాత జూబ్లీహిల్స్ స్థానం కాంగ్రెస్ పార్టీలో పడడం దాదాపుకాయంగా కనిపిస్తుందని మొత్తానికి హస్తం గుర్తుకు ఇక్కడి ప్రజలు పడుతున్న నీరాజనం తమను ఆనంద డోలికల్లో ముంచి వేస్తుందని నిన్నటి జన ప్రభంజనాన్ని చూస్తే 99% కాంగ్రెస్ గెలుపు ఖాయం అయిందని మరో శాతం మా కార్యకర్తలంతా రంగంలో దిగితే జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అస్తగతం కావడం ఖాయమని సిద్దేశ్వర చారి తెలిపారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

**కూసుమంచి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** కాంగ్రెస్ పార్టీ మరోమారు తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయుటలో



వెనుకంచ వేస్తున్నది. బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే ప్రక్రియలో జీవో నెంబర్ 9 కోర్టులో నిలవదు అని తెలిసినప్పటికీ బీసీ సమాజమును మోసం చేయడమే లక్ష్యంగా జీవో నెంబర్ 9 జారీ చేసి స్థానిక సంస్థల ఎలక్షన్ లకు వెళ్ళటం ఆ పార్టీకి బీసీల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుంది. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుందామనుకున్నా అభ్యర్థులను కూడ కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బిసి సమాజమును మోసం చేయకుండా కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను చిత్తశుద్ధి గా సుప్రీం కోర్టుకు వెళ్లి అయినా సరే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మరొకసారి నిరాశను మిగిల్చింది. స్థానిక సంస్థలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయినవి. వీధులలో కనీసము బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లే పరిస్థితి లేదు. గ్రామపంచాయతీ పరిధిలో వివిధ పనులతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు కూడా చేసే పరిస్థితి లేదు. గ్రామ కార్యదర్శుల పై ఆర్థిక భారం పడటం వలన మరియు పారిశుధ్య కార్మికులకు కనీసం జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉండటమే కాక , కనీసం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టుటకు వెనకడుగు వేస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించి త్వరగా ఎలక్షన్ లు నిర్వహించ వలసిందిగా కోరుచున్నాము కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బీసీ డిక్లరేషన్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పైనే ఉన్నది అని గుర్తు చేస్తున్నాము

## స్థానిక ఎన్నికలను హైకోర్టు అడ్డుకోవడం బాధాకరం...

**- బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య**

**హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** హైకోర్టు ఎన్నికలకు తాత్కాలికగా హైకోర్టు స్టే విధించడం బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం ఆయన హుజూర్ నగర్ లోని బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. గత అనేక దశాబ్దాలుగా బీసీలకు సరైన రాజకీయ ప్రాధాన్యత లేని గ్రహించి బీసీ సంఘాలు చేసిన అసమాన పోరాటాల వల్ల దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ బిల్లు ఆమోదించి గవర్నర్కు రాష్ట్రపతికి ఆమోదల కోసం పంపితే అట్టి బిల్లును గత 6 నెలలుగా తొక్కి పట్టి బిల్లు ఆమోదం పొందకుండా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి పార్టీ బీసీలకు తీరని అన్యాయం చేసిందని బిజెపి చేసిన ఈ మోసపూరిత చర్య వల్ల బీసీలు ఎంతగానో నష్టపోయారని అందుకు బిజెపి తగు మూల్యం చెల్లించుకునే రోజు తొందరలోనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ కులగణన కు వ్యతిరేకంగా గత 11 సంవత్సరాలుగా వ్యవహరిస్తూనే ఉందని నేడు తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించకుండా బీసీలను అన్యాయానికి గురి చేసిందని బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అనే నిజాన్ని బీసీ జాతి యావత్తు గ్రహించాలని కొంతమంది బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు విషయాన్ని వక్రీకరించేందుకు తెగ తాపత్రయపడుతున్నారని సందెకాడ ఒక పార్టీలో పొద్దటి పూట మరొక పార్టీలో ఉంటూ కోట్లాది రూపాయల డబ్బు సంపాదిస్తూ బీసీలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగెత్తిన అలాంటి ఊసరవెల్లులను నడి




బజారులో బట్టలు ఊడదీసి తిప్పుతామని ఆయన హెచ్చరించారు బీసీలను నిలువునా మోసం చేసిన బిజెపి పార్టీ నుంచి తక్షణమే ఆ రాజ్యసభ సభ్యుడు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని లేదా నోరు మూసుకుని కూర్చోవాలని ఆయన హితవు పలికారు త్వరలోనే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

## నేడు బిజెపి పార్టీలో భారీ చేరికలు....



**- మండల పార్టీ అధ్యక్షులు-భూక్య శంకర్ నాయక్, ధామిడి గోపాల్ రెడ్డి, వీరారెడ్డి, ఆధ్వర్యంలో**

**మోతే ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధి సిరికొండ గ్రామంలో సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో మోతె మండల వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలతో ఆహ్వానించడం జరుగుతుంది. కావున మోతే మండల గ్రామాలలో నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్, దామిడి గోపాల్ రెడ్డి, గట్టికొప్పుల వీరారెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా వర్ధంతి



**నేరేడుచర్ల ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్యసేన) :** ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలి లో విప్లవ వీరులు చేగువేరా 58వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ చేగువేరా అంటే ఒక అలజడి అని అతని పోరాటం ఒక ఆత్మవిశ్వాసం అని సరిహద్దులేని ప్రపంచాన్ని కోరుకున్న మహా మనిషి చేగువేరా అని ఆయన అన్నారు స్వేచ్ఛ ప్రపంచం కోసం పోరాడి ప్రజా సమస్యల పరిష్కారంగా ప్రజా పోరాటాలే శ్వాసగా జీవించిన విప్లవ వీరుడు చేగువేరా జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కేవలం టీ షర్టు పైన అతని బొమ్మ వేసుకుంటే ఒరిగేది ఏమీ లేదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలని నేడు కేంద్రంలో అధికారులు ఉన్న మతోన్మాద ఫాసిస్ట్ పార్టీ చేస్తున్న నియంతృత్వంకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ప్రజలను నమ్మి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మూడవసారి అధికారం కట్టబెడితే దేశానికి ఒరిగేది ఏమీ లేదని దేశ ప్రజలు అనేక త్యాగాలు చేసి నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు అమరారపు పున్నయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఎస్.కె మదర్ దళిత హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు చందమళ్ళ నవీన్ ఇన్సాఫ్ పట్టణ అధ్యక్షుడు పులి సాహెబ్ దళిత నాయకులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**- ఐకమత్యమే విజయానికి బాట ఒంటెద్దు నర్సింహారెడ్డి**

**హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ మండలం : హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డు బ్రోచర్‌ను ఆవిష్కరించి, ఇంటింటికీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు %-%“మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. ఆరు గ్యారంటీల మాయలో ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విసుగు పెరిగింది. బీఆర్ఎస్ శ్రేణులు ఐకమత్యంగా కదిలితే విజయమే సునాయాసం” అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గం లబ్ధి పొందిందని, అదే బలం స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. “కాంగ్రెస్ బెదిరింపులకు లొంగకండి. పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది. రాబోయే స్థానిక ఎన్నికలే బీఆర్ఎస్ పునరాగమనానికి పునాదులు వేస్తాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. కే.ఎల్.ఎం.రెడ్డి, షేక్ అలీ, పత్తిపాటి రమ్య నాగరాజు, గువ్వల వీరన్న, మల్లెపల్లి వీరబాబు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, కట్ట సతీష్, మాదుగుల పరశురాం, గండు సైదులు, హుస్సేన్ మియా, వీరమల్ల సుందరయ్య, శ్రీనివాస్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతే ఇసికి శ్రీరామరక్ష

బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా కొన్ని వర్గాల్లో ఉపశమనం కలిగించినా, మరి కొన్ని వర్గాల్లో తీవ్ర అశాంతి రేకెత్తించింది. గత మంగళవారం విడుదలైన తుది జాబితా, సామూహికంగా ఓటర్ల తొలగింపు భయాలు మొదట్లో భయపడిన స్థాయిలో లేకపోయినా, ఈ ప్రక్రియ దేశంలో ఎన్నికల ప్రజాస్వామ్య భవిష్యత్ గురించి అత్యవసర ప్రశ్నలను లేవనెత్తింది. సుప్రీం కోర్టు జోక్యం ఎన్నికల కమిషన్ ను మరింత పారదర్శకత వైపు నడిపించగా, ప్రతిపక్షాలు అప్రమత్తమైన పాత్ర పోషించడంతో బీహార్ సర్ దారుణ ఫలితాలను తప్పించింది. కానీ ఈ కసరత్తు ఎన్నికల ప్రక్రియలను ఎలా ఆయుధంగా ఉపయోగించవచ్చో, భారతదేశం అంతటా ఇలాంటి సవరణలు చేపట్టే ముందు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే అంశంలో ఓ హెచ్చరిక కథగా మిగిలిపోయింది. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు సంఖ్యాపరంగా మాత్రమే ప్రమాదంలో పడలేదు. భారత ప్రజాస్వామ్య సమగ్రతే ప్రమాదంలోపడింది.ఓటర్ల జాబితా సవరణలో తలెత్తిన సమస్యలు, జాతీయ స్థాయిలో పునరావృతమైతే, సార్వత్రిక ఓటు హక్కు అనే అంశాన్నే అస్థిరతలో నెట్టివేయవచ్చు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, వలసదారులు, పేదలను లక్ష్యంగా చేసుకుంటూ పాలక వర్గాల పట్టును మరింత బలోపేతం చేస్తుంది. బీహార్‌లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓటర్ల జాబితాలను సంస్కరించడం, చనిపోయిన వారి పేర్లు, వలసపోయిన వారి పేర్లు, నకిలీ పేర్లను తొలగించే లక్ష్యం తో చేపట్టింది.అయినా రాజకీయం లోపాయికారిగా అంతర్గతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం, దాని అనుబంధ శక్తులు ఈ కసరత్తును అక్రమ వలసదారులు, చొరబాటుదారులు –ఘుస్పైటియాస్ – తొలగించే మార్గంగా చూపాయి. కానీ ఈ పదాలు ముఖ్యంగా మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలను లక్ష్యం చేసుకునే ఆయుధాలుగా ఉపయోగపడుతున్నాయి. మొదట్లో ఈ ప్రక్రియతో భారీ స్థాయిలో ఓటర్ల తొలగింపునకు దారితీస్తుందనే భయాలు ఉన్నాయి. బీహార్ ఓటర్ల జాబితాలో జూన్ నాటికి 7 కోట్ల 89 లక్షల మంది ఓటర్లు ఉండగా, అక్టోబర్‌లో ప్రచురించిన తుది జాబితాలో 7 కోట్ల 42 లక్షల మంది ఉన్నారు. అంటే దాదాపు 6 శాతం మందిని తొలగించారు. చనిపోయిన వారి పేర్లను, వలసదారులు, నకిలీల పేర్లు తొలగించామని అధికారులు వివరణ ఇచ్చారు. కానీ, 68.6 లక్షల మంది పేర్ల తొలగింపు ఆశ్చర్యాన్ని కలిగించింది. తీవ్ర పరిణామాలకు దారితీసింది. మెజారిటీ తొలగింపులు చట్టబద్ధమైనవే అయినా, బలహీనమైన డాక్యుమెంషన్‌లో పలువురి తొలగింపు వాస్తవమే.

బీహార్ కేసులో బహుళ శక్తుల జోక్యం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సర్ చేపట్టిన సమయం, దాని ఫార్మెట్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు స్పందిస్తూ, ఆధార్ ను అందుబాటులో ఉన్న రుజువుగా చేర్చాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ప్రతిపక్షాలు వీటిలో అక్రమాలను ఎత్తిచూపుతూ, జోరుగా ప్రచారం చేపట్టాయి. మీడియా, కొన్ని సంస్థలు క్షేత్రస్థాయిలో పరిణామాలను వెలుగులోకి తెచ్చాయి. ఈ అప్రమత్తత లేకుంటే, మరికొందరి పేర్లు తొలగిపోయి ఉండేవి, అనర్థం జరిగేది. బీహార్ కేసుతో భారత ఎన్నికల కమిషన్ తీరుతెన్నుల విచికిత్స మొదలైంది. ఒకప్పుడు ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే కోటగా పరిగణించిన ఎన్నికల కమిషన్‌ను ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం అనుమానంతో చూస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఎన్నికల కమిషన్ అధికార పార్టీ ప్రయోజనాలకు కొమ్ముకాస్తోందని విమర్శకులు వాదిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారు, మోడల్ కోడ్ ఉల్లంఘనలపై చర్యల విషయంలో విముఖత చూపడం, ఓటర్ల జాబితా సవరణ వంటి కసరత్తులో పారదర్శకత లేని విధంగా చర్యలు చేపట్టడంతో అనుమానాలు హెచ్చాయి. బీహార్‌లో ఈ ప్రక్రియను ఇసి అధికారికంగా పర్యవేక్షిస్తున్నా, జవాబుదారీతనాన్ని నిర్ధారించేది కోర్టులు, ప్రతిపక్షమే. ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి పలు ప్రశ్నలను లేవనెత్తుతుంది. నిష్పక్షపాతంగా ఉండాల్సిన సంస్థలో ఇతరులు జోక్యం చేసుకుని తటస్థతను ఎందుకు




కాపాడాలి. ఓటర్ల హక్కులను కాపాడడంలో చురుగ్గా వ్యవహరించాల్సిన ఇసి ఎందుకు నిష్క్రియాత్మకంగా కన్పిస్తుంది. నమ్మకం, చట్టబద్ధత కలిగిన సంస్థ పక్షపాత ధోరణితో వ్యవహరించడం తీవ్ర హానికరం. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోని పాలక వర్గాలు ఇటువంటి కసరత్తును తమకు అనుకూలంగా మార్చుకోవాలన్న ఆలోచనే ఎంతో ప్రమాదకరం. మీకు మద్దతు ఇచ్చే అవకాశంలేని ఓటర్లను తొలగించడం లేదా నిరోధించడమే వాటి ఉద్దేశమై ఉంటుంది. బీహార్‌లో పేదవర్గాలు, వలసదారులు, ముస్లింలపై వేటు వేస్తారనే అనుమానాలు తలెత్తాయి. వారు అధికార పార్టీకి ఓటు వేసే అవకాశం తక్కువగా ఉండడమే కారణం. ఇదే నమూనా చాలా చోట్ల కన్పిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో కొన్ని వర్గాల పేర్లు తొలగించారనే ఆరోపణలు అప్పుడప్పుడు తలెత్తుతున్నాయి. ఢిల్లీలో పాలక ప్రభుత్వం మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాలలో ఓటర్ల జాబితాలలో మార్పులు చేర్పులు, చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. అసోంలో ఈ వ్యూహం మరింత ఎక్కువ. జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్‌సి) ప్రక్రియ, తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలు కేవలం ఓటర్ల పేర్లను తొలగించే విస్తృత ఎజెండాను ప్రతిబింబించాయి. ముఖ్యంగా ముస్లింలు, అదీ బెంగాలీ మూలాలు కలిగిన ముస్లింలు టార్గెట్ అయ్యారు. దశాబ్దాలుగా నివసిస్తున్న భూముల నుంచి పెద్ద సంఖ్యలో బహిష్కరణకు గురయ్యారు. కీలక డాక్యుమెంట్లు ఉన్నా వారిని తరచు ఆక్రమణదారులుగా ముద్రవేశారు. ఒకసారి భూమిని విడిచి పెడితే వారు తమ శాశ్వత చిరునామా నిరూపించుకునే అవకాశం లేదు. ఓటర్ల జాబితాలో పేర్లు ఉండాలంటే ఇది తప్పనిసరి. ఉద్దేశపూర్వకంగానే తొలగింపు, హక్కుల తొలగింపు సాగుతున్నాయి. మొదట గృహ స్థిరత్వాన్ని తరస్కరించడం, ఆ తర్వాత ఓటింగ్ హక్కులను తిరస్కరించడం. బీహార్‌లో ఓటర్ల జాబితాల సవరణకు చేపట్టిన సర్.. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల సవరణకు మోడల్‌గా మారితే ఈ వ్యూహాలే భారీస్థాయిలో సంస్థాగతం అయ్యే ప్రమాదం ఉంది. బీహార్‌లో– సర్– ఓటర్ల జాబితా సవరించే ప్రక్రియగా మొదలై పౌరసత్వ పరీక్షగా ఎలా మారిందో మీడియాలో ఓ వర్గం సరిగ్గానే ఊహించింది. ఇది అసోంలో ఎన్ఆర్ సిని ప్రతిబింబిస్తోంది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తదుపరి చర్యలు నిలిపివేయకుంటే, దాదాపు 19 లక్షల మంది గల్లంతు అయిపోయేవారే. రెండు సందర్భాలలోనూ అసలు కీలకం ఒక్క. ఓటరే తాను పౌరుడని రుజువు చేసుకోవాలి. లేని పక్షంలో కమిషన్ డాక్యుమెంటరీ సాక్ష్యాలను కోరుతుంది. పేదలకు అలాంటి ఆధారాలు ఏవీ ఉండవు. బీహార్‌లో ఆమోదయోగ్యమైన డాక్యుమెంట్‌లలో ఆధార్ ను చేర్చడం ఓ ఊరట. అంతమాత్రాన అధికార బహిష్కరణ ప్రమాదం తొలగిపోదు. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సార్వత్రిక వయోజన ఓటు హక్కు అనే ప్రాథమిక సూత్రాన్ని బలహీనపరుస్తోంది. అది షరతులతో కూడిన ఓటు హక్కుగా మారుస్తోంది.

బీహార్ నమూనాను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించడం పెను ప్రమాదం కాగలదు. భారత దేశంలో 97 కోట్ల మంది నమోదు చేసుకున్న ఓటర్లు ఉన్నారు. చిన్న స్థాయిలో 5శాతం మంది పేర్లను తప్పుడు ఓటర్లుగా ముద్ర వేసి తొలగించినా ఐదు కోట్ల మంది పౌరులు ఓటు హక్కు కోల్పోతారు. ఇది అనేక దేశాల్లో ఓటర్ల సంఖ్య కన్నా ఎక్కువ. ఓటర్ల తొలగింపు అన్నది సామాజిక భౌగోళికంగా కూడా ముఖ్యమైంది. వలస కార్మికులు, పట్టణ పేదలు, భూమిలేని రైతులు, దళితులు, ఆదివాసీలు, ముస్లింలు ఎక్కువగా ప్రమాదంలో ఉన్నారు. ఈ వర్గాలు ఇప్పటికే వ్యవస్థపరంగా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. పేదరికం, స్థానభ్రంశం, డాక్యుమెంషన్ లేకపోవడంతోపాటు ఎన్నికల హక్కు తొలగిస్తే, వారు రాజకీయంగా కూడా లేకుండాపోతారు. అక్రమ వలసదారుల కథనం అసోం, సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యే అవకాశం లేదు. రాజకీయాలు మరింత ముదిరి పాలక వ్యవస్థలు తమను విమర్శించే వర్గాలపై ఈ గొడ్డలి ఉపయోగించవచ్చు. ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను పునరుద్ధరించుకోవాలి. ప్రజాస్వామ్యానికి నిష్పాక్షికతతో కూడిన సంరక్షకుడిగా వ్యవహరించాలి. అందుకు అనేక చర్యలు చేపట్టడమే తక్షణ కర్తవ్యం. 1. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపులో పారదర్శకత ప్రదర్శించాలి. ప్రతి తొలగింపుపై బహిరంగంగా వివరణ ఇవ్వాలి. అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలి. 2. స్వతంత్ర పర్యవేక్షణ– ఓటర్ల జాబితా సవరణ పర్యవేక్షణలో పౌరసమాజ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు. స్వతంత్ర పరిశీలకులు అధికారికంగా పాల్గొనే అవకాశం కల్పించాలి. 3. చట్టపరమైన రక్షణలు కల్పించాలి,– ఓటర్ల జాబితా సవరణపై పార్లమెంటులో స్పష్టమైన పరిమితులను చట్టబద్ధం చేయాలి. ఏకపక్షంగా తొలగింపు ఉండరాదు. 4. డిజిటల్ జవాబుదారీతనం –సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి. ఆధార్ ఇతర డేటా బేస్ లు అడ్డంకులు కాకుండా సులభతరం చేయాలి. 5. ప్రజా విశ్వాసం –ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందని కనబడాలి, మోడల్ కోడ్ ఉల్లంఘించిన వారిని శిక్షించడంలో సమానత్వం పాటించడం, అన్ని పార్టీలను సంప్రదించడం, ఓటర్ల చేరికకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి వి పారదర్శకంగా సాగాలి. ఓటర్ల జాబితాపై పోరాటం కేవలం పరిపాలనాపరమైనది కాదు. అస్తిత్వానికి సంబంధించినది. కులం, మతం, వర్గం లింగ భేదం లేకుండా ప్రతి వయోజనుడికి ఓటు హక్కు కల్పించాలన్న సూత్రం భారత ప్రజాస్వామ్యానికి కీలకం, ఏకపక్షంగా ఓటర్ల తొలగింపు ఈ హక్కును నీరుగార్చడం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. బీహార్ అనుభవం రానున్న ముప్పును, అవకాశాలను రెండింటినీ చూపుతోంది. అడ్డుఆపూ లేకుండా సర్ నిర్వహిస్తే లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోతారు. బీహార్ సర్ నిర్వహణ విషయంలో ప్రతిపక్షల అప్రమత్తత, న్యాయవ్యవస్థ జోక్యం, మీడియా పర్యవేక్షణ దిద్దుబాటుకు తోడ్పడ్డాయి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తికి ఇవి ప్రత్యామ్నాయం కావు. భారతదేశం అంతటా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లాంటి సవరణలను విస్తరించేందుకు సిద్ధమవుతున్న ఎన్నికల కమిషన్‌కు బీహార్ పాఠాలు హెచ్చరిక కావాలి. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా చర్య తీసుకోవల్సిన సమయం ఆసన్నమైంది. ఇసి తన స్వతంత్ర, న్యాయమైన వారసత్వాన్ని నిపులుకోవాలి. పౌర సమాజం, రాజకీయ ప్రతిపక్షం అప్రమత్తం కావాలి. బ్యాలెట్‌పై నమ్మకం లేకుంటే ప్రజాస్వామ్యానికి మనుగడలేదు.

## సంపాదకీయం

శుక్రవారం, అక్టోబర్ 10, 2025

# ఇది న్యాయ వ్యవస్థకే అప్రతిష్ఠ

సుప్రీం కోర్టు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయిపై ఓ మూర?వు న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడం యావత్ దేశానికి పెద్ద షాక్. దాడి చేసిన వ్యక్తి 'సనాతన ధర్మాన్ని అగౌరవ పర్చడం భారతదేశం ఎన్నడూ సహించదు'అని బెదిరించడం వినిపించింది. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో ఆలయ సముదాయంలో ఏడు అడుగుల విష్ణు విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించాలని కోరుతూ పిటిషన్ దాఖలు కాగా ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ సిజెఐ కొన్ని వ్యాఖ్యలు చేశారు. విష్ణువుకు వీరభక్తుడినని చెప్పుకుంటున్నావు కదా! వెళ్లి ఆ దేవుడిని ప్రార్థించుకో. అదో ఆర్కియాలజీ సైట్. దానికి ఆర్కియాలజీ పర్మిషన్ అవసరం ఉంటుందని సిజెఐ వ్యాఖ్యానించడం బిజెపి అనుకూల సామాజిక మీడియాలో తీవ్ర దుమారం చెలరేగింది. ఈ నేపథ్యమే న్యాయవాది దౌర్జన్యానికి కారణమైంది. సిజెఐ ఆ వ్యాఖ్యలను బాగా చెప్పి ఉండవచ్చని వాదించినప్పటికీ, ప్రజాస్వామ్యంలో మూలస్తంభమైన స్వేచ్ఛగా భావప్రకటన చేసే రాజ్యాంగపరమైన హక్కు సిజెఐ ప్రకటనకు రక్షణ కల్పిస్తుంది. అయినాసరే ఈ వ్యాఖ్యలపై వివాదం చెలరేగడంతో దానికి సిజెఐ తనదైన శైలిలో తెరదించారు. తరువాత ఓ కేసులో స్పందిస్తూ తానేమీ ఏ మతాన్ని అమర్యాద పర్చలేదని, అన్ని మతాలను తాను గౌరవిస్తానని, కేవలం సోషల్ మీడియాలో తన వ్యాఖ్యలు వ్యతిరేక ప్రచారం అయినట్టు వివరించారు. సరైన సలహా ఉంటే ఈ విషయం అక్కడే నిలిచిపోయేది. అయితే దాడికి ప్రయత్నించిన న్యాయవాది, 71 ఏళ్ల న్యాయశాస్త్ర అనుభవజ్ఞుడే కాక, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు కూడా. అయినా సనాతన ధర్మ మొదటి సూత్రాలను అంతర్గతీకరించే పరిపక్వత లేదు. హింసను త్యజించడం, ఆలోచనలను స్వేచ్ఛగా పరస్పరం పంచుకోవడం అనేవి సనాతన ధర్మంలోని ప్రధాన సూత్రాలు. కేవలం సంకుచిత దృష్టితో అత్యున్నత న్యాయస్థానానికి అధ్యక్షత వహించే ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయాలని అపేక్షించడం తీవ్ర దిగ్భ్రాంతికరం. ఇప్పటివరకు విచ్చలవిడి రాజకీయ నాయకుల పైన, పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న నేరస్థులనే అనుమానితుల పైన మితవాద హింసాకాండ సాగడం పరిపాటిగా వస్తోంది. ఇప్పుడీ సంఘటన సోషల్ మీడియాలో పరమత విద్వేషం ప్రదర్శించడం, విషపూరిత టెలివిజన్ చర్చలు సర్వసాధారణమైనట్టు కనిపిస్తోంది. ఇవి సామాజిక ఒత్తిడిని పెంచేలా వేలెత్తి చూపుతున్నాయి. సిజెఐ గవాయి మారిషస్‌లో, భారతదేశంలోని చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన పాలన, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ గురించి ప్రముఖంగా ప్రసంగించిన చాలా రోజులకు సుప్రీంకోర్టులో నాటకీయంగా ఈ సంఘటన జరగడం అనూహ్యం. మతోన్మాద న్యాయవాది బూటు విసరడానికి ప్రయత్నించినా, సిజెఐని వేలెత్తి చూపుతూ హెచ్చరించినా సిజెఐ మాత్రం ఎలాంటి కలవరం చెందలేదు. సుప్రీం కోర్టు రిజిస్ట్రీ కూడా ఎలాంటి కేసులు దాఖలు చేయలేదు. అపరాధిని బయటకు వెళ్లనిచ్చేరు. విశేష న్యాయపరమైన దయ చూపించడం గమనార్హం. 'సుప్రీం కోర్టు ప్రాంగణంలో సిజెఐపై దాడికి పాల్పడడం ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. మన సమాజంలో ఇటువంటి చర్యలకు చోటు లేదు. ఇది పూర్తిగా ఖండించదగినది. దాడి సమయంలో జస్టిస్ గవాయ్ ప్రశాంతతను ప్రదర్శించడం అభినందనీయం. ఇది న్యాయ విలువల పట్ల, మన రాజ్యాంగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన నిబద్ధతను ఉద్దీపింప చేస్తుంది' అని ప్రధాని మోడీ తన ట్వీట్‌లో సిజెఐని ప్రశంసించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. బీహార్‌లో కులాల ఆధారంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జరగనున్న పోరాటం నుంచి దృష్టి మళ్లించడానికి ప్రధాని మోడీ ఈ విధంగా సంకేతాలు ఇచ్చినట్టు అయింది. ఆ తలతిక్క న్యాయవాది లైసెన్సుని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సస్పెండ్ చేసింది. ఇటువంటి సర్వవ్యాప్త చర్యలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించని రాష్ట్ర హైకోర్టు జడ్జీలు కొందరి ఉదంతాలు కూడా బయటపడ్డాయి గత మే నెలలో ఇద్దరు జడ్జీలను సుప్రీం ధర్మాసనం ఇటీవల ఘాటుగా మందలించింది. మోసపూరిత కేసులో ఒకే నిందితునికి అనుకూలంగా బెయిలు మంజూరు చేయడంలో అసలు ఉద్దేశమేమిటని ప్రశ్నించింది. క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి, ఒక కేసులో తప్పనిసరిగా కట్టుబడి ఉండాల్సిన గత తీర్పుకు భిన్నంగా బెయిల్ మంజూరు చేశారని మధ్యప్రదేశ్ సెషన్స్ జడ్జిని ఆక్షేపించింది. ఈ జడ్జిని ఢిల్లీలో వారం రోజుల పాటు శిక్షణ తీసుకోవాల్సిందిగా ఆదేశించింది. 2023 మేలో అలహాబాద్ హైకోర్టు సెషన్స్ జడ్జిని విధుల నుంచి తప్పించి వారం రోజుల పాటు జ్యుడీషియల్ అకాడమీకి శిక్షణ కోసం పంపాలని ఆదేశించింది.దీనివల్ల వారి నైపుణ్యం మెరుగుపడుతుందని సూచించింది. ఈ సంఘటనలు న్యాయవ్యవస్థలో అవినీతి, అసమర్థత ప్రక్షాళనం చేయడానికి తోడ్పడతాయి. న్యాయవ్యవస్థను అనేక రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయి. చాలా మందిలో పోటీతత్వం, విశ్వసనీయత ఉండడం లేదని కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది.

సూర్య సేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరం దాని సందేహాస్పద గతాన్ని బహిర్గతం చేయడానికి ఒక సందర్భం కావాలి

ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ ప్రజా రద్దీ మధ్యలో, దేశం ఒక వింత దృశ్యాన్ని చూసి దిగ్భ్రాంతికి గురైంది. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌లో నమోదు చేసుకున్న న్యాయవాది రాకేష్ కిషోర్ భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై బూటు విసిరినట్లు కనిపించింది. ఒక పిటిషన్‌ను తిరస్కరిస్తూ, జస్టిస్ గవాయ్ హిందూ మతం గురించి అవమానకరమైన వ్యాఖ్య చేశారని న్యాయవాది ఫిర్యాదు చేశారు. అయితే, ప్రధాన స్రవంతి మీడియా ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటనను తక్కువ చేసి చూపించడానికి చాలా ప్రయత్నించింది. మీడియా, దాని అలవాటు ప్రకారం, ఇది కేవలం కాగితపు ముక్క మాత్రమే, బూటు కాదని పేర్కొంటూ అస్పష్టత కలిగించడానికి ప్రయత్నించింది. మరికొందరు మతపరమైన భావాలను దెబ్బతీసినందుకు వేదన వ్యక్తీకరణగా, చట్టవిరుద్ధమైన మరియు రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అనుసరించడానికి ఇప్పుడు సుపరిచితమైన సాకుగా వర్ణించడం ద్వారా కిషోర్ చర్యను సమర్థించుకోవడానికి ప్రయత్నించారు!

ఈ ఘోరమైన పరిణామం, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్న వాతావరణం మధ్య సంబంధాన్ని గుర్తించడం కష్టం. అయితే, ఈ అసహ్యకరమైన చర్యను గుర్తించే ద్వేషం మరియు ప్రతీకార వాతావరణం ఈ దేశ రాజకీయ జీవితంలోని ముఖ్యమైన తరుణాలలో ఆర్ఎస్ఎస్ ప్రభావంతో సమానంగా ఉందని మన దృష్టి నుండి తప్పించుకోలేము, వాటిలో అత్యంత ముఖ్యమైనది మహాత్మా గాంధీ హత్య. ఆ దారుణమైన చర్యకు ఆర్ఎస్ఎస్ ప్రమేయం ఉందని బలమైన సందర్భోచిత ఆధారాలు ఉన్నప్పటికీ, ఖచ్చితమైన ఆధారాలు లేకపోవడం వల్ల %మీ% గోల్వాల్కర్ వంటి అనేక మంది ముఖ్యమైన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను వారి వ్యక్తిగత బాధ్యత నుండి విడుదల చేశారు. అప్పటి హోంమంత్రి సర్దార్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన లేఖలో, మహాత్మా హత్యకు దారితీసిన 'వాతావరణం' సృష్టించింది హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ ప్రచారం అని స్పష్టంగా పేర్కొన్నారు. నిజానికి, ఆర్ఎస్ఎస్ ను దాని 'గొప్పతనం' కోసం సింహీకరించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం, భారీ బహిరంగ చర్చను రేకెత్తిస్తోంది మరియు సంస్థ యొక్క సందేహాస్పద గతంపై దృష్టి పెడుతోంది. చాలా మందికి, ఈ వేడుక వాస్తవానికి సంస్థ వ్యవస్థాపక సూత్రాలను, దాని విషపూరిత సైద్ధాంతిక మూలాలను మరియు సావర్కర్ హిందుత్వంగా నిర్వచించిన దానిని వాస్తవీకరించడానికి సంస్థాగత పద్ధతులను అధ్యయనం చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది. తన 'ఎసెన్షియల్స్ ఆఫ్ హిందుత్వ'లో సావర్కర్ ఈ భావజాలం యొక్క ప్రాథమికాలను నిర్దేశించినప్పటికీ, సావర్కర్ ప్రతిపాదించిన హిందూ రాష్ట్రాన్ని సృష్టించడానికి చర్యలు మరియు సంస్థాగత బలాన్ని అందించింది ఆర్ఎస్ఎస్. అయితే, సావర్కర్ భిన్నమైన సైద్ధాంతిక ప్రాతిపదికను అందించారని, దీనికి హిందూ మతంతో సంబంధం లేదని మరియు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ఇది ఒక స్వచ్ఛమైన రాజకీయ ప్రాజెక్ట్ అని గమనించాలి. ఆయన మాటల్లోనే, హిందూ సమాజం యొక్క కుల ఆధారిత క్రమానుగత స్వభావం కారణంగా హిందూ మతం మరియు హిందుత్వ మధ్య గందరగోళం హిందువులను ఏకం చేయడానికి అడ్డంకిగా మారుతుంది.

అయితే, సంవత్సరాలుగా, ఆర్ఎస్ఎస్ లేవనెత్తిన డిమాండ్లు మరియు నినాదాల నుండి కూడా, సామాజిక దృక్పథంగా బ్రాహ్మణిజం హిందుత్వ పద్ధతులకు చెందినదని స్పష్టంగా తెలుస్తుంది. ఉదాహరణకు, ఆగస్టు 14, 1947 నాటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్ తన సంచికలో ('వైథర్' అనే సంపాదకీయంలో) ఒక మిశ్రమ దేశం అనే భావనను పూర్తిగా తిరస్కరించింది: "జాతీయత యొక్క తప్పుడు భావనల ప్రభావానికి మనం ఇకపై అనుమతించకూడదు. హిందూస్థాన్‌లో, హిందువులు మాత్రమే దేశాన్ని ఏర్పరుస్తారు మరియు జాతీయ నిర్మాణం సురక్షితమైన మరియు దృఢమైన పునాదిపై నిర్మించబడాలి అనే సాధారణ వాస్తవాన్ని వెంటనే గుర్తించడం ద్వారా చాలా మానసిక గందరగోళం మరియు వర్తమాన మరియు భవిష్యత్తు సమస్యలను తొలగించవచ్చు, హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, ఆలోచనలు మరియు ఆకాంక్షలపై హిందువులచే నిర్మించబడిన దేశం". ఆర్గనైజర్ జాతీయ జెండాను అవమానించడం కొనసాగించింది, దానిని అదే సంచికలో కఠినంగా తిట్టింది: "విధి దెబ్బతో అధికారంలోకి వచ్చిన వ్యక్తులు మన చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని ఇవ్వవచ్చు, కానీ అది ఎప్పటికీ హిందువులచే గౌరవించబడదు మరియు వారి స్వంతం చేసుకోబడదు." జాతీయ గీతాన్ని వ్యతిరేకించడం ద్వారా మరియు బంకిం చంద్ర ఛటర్జీ రాసిన ఆనందమఠం నవలలోని భాగమైన వందేమాతరం కోసం ఆర్ఎస్ఎస్ అదే పల్లవిని కొనసాగించింది, ఇది స్పష్టంగా మతపరమైన అర్థాన్ని కలిగి ఉంది మరియు ఇస్లాం మరియు ముస్లింలను ఎగతాళి చేస్తుంది. ఇది యాదృచ్ఛికం కాదు. స్వాతంత్ర్యానికి ముందు రోజుల నుండి వారు వలసవాద కాడి నుండి జాతీయ విముక్తి కోసం ఉమ్మడి పోరాటానికి దూరంగా ఉండటమే కాకుండా, "మా ప్రాథమిక నిబద్ధత హిందువుల పట్ల" అని చెప్పేంత వరకు వెళ్ళినప్పటి నుండి ఇది దాని వారసత్వాన్ని కొనసాగిస్తుంది. కాబట్టి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఐక్యమయ్యే బదులు, మనం 'హిందువులను ఏకం చేసి వారిని సైనికీకరించాలి'.

ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని ఆమోదించిన సమయంలో కూడా, దానిని భారతీయతకు విరుద్ధంగా ఖండిస్తూ %=జూ% ఈ పల్లవి కొనసాగించింది. నవంబర్ 30, 1949 నాటి ఆర్గనైజర్ సంచికలో, పురాతన మనుస్మృతిని చట్టబద్ధమైన రాజ్యాంగంగా సంపాదకీయంలో డిమాండ్ చేశారు. అది ఇలా పేర్కొంది: "కానీ మన రాజ్యాంగంలో, ప్రాచీన భారతదేశంలోని ప్రత్యేకమైన రాజ్యాంగ అభివృద్ధి గురించి ప్రస్తావించబడలేదు. స్పార్టాకు చెందిన లైకుర్గస్ లేదా పర్షియాకు చెందిన సోలోన్ కంటే చాలా కాలం ముందు మనువు చట్టాలు వ్రాయబడ్డాయి. ఈ రోజు వరకు, మనుస్మృతిలో చెప్పబడిన అతని చట్టాలు ప్రపంచం యొక్క ప్రశంసలను ఉత్తేజపరుస్తాయి మరియు ఆకస్మిక విధేయత మరియు అనుగుణ్యతను రేకెత్తిస్తాయి. కానీ మన రాజ్యాంగ పండితులకు, అది ఏమీ కాదు."

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**సూర్యాపేట, అక్టోబర్ 09 (సూర్య సేన) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ పేరుతో బీసీ లను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. గురువారం టిఆర్పీ అధినేత తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ల పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఆర్పీ నాయకులు మాట్లాడుతూ... బిసి లను రిజర్వేషన్ పేరుతో అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని 42 శాతం రిజర్వేషన్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి బీసీలను మోసం చేసారని విమర్శించారు. రానున్న కాలంలో బీసీ లంతా ఏకమై రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని ప్రతిఒక్క బిసి బిడ్డ టిఆర్పీ గొడుగు కిందకు వచ్చి బీసీల రాజ్యాధికార సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ నాయకులు మీర్ అక్బర్, కుంభం నాగరాజు, చాంద్ పాషా, కోటేష్, బత్తిని వెంకటేష్, వల్లాల సైదులు, సూపర్ సైదులు, అంజయ్య, బోలెద్దు సైదులు, శివ, మల్లేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రముఖ వ్యాపారవేత్త, యమ ప్రభాకర్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని బాలభవన్ లో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ క్లాత్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.

ప్లాస్టిక్ సముద్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయన్నారు. తద్వారా సముద్ర జీవులకు హాని కల్గిస్తున్నాయన్నారు. తాబేళ్లు, సీల్స్, పక్షులు, జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలలో చిక్కుకుని గాయాలు, మరణానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దేశాలు ప్లాస్టిక్ సంచులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలను మాత్రమే రీసైకలింగ్ చేస్తున్నారన్నారు. చాలా వరకు ప్లాస్టిక్‌ను పూడ్చి పెట్టడం, కాల్చి వేయడం చేయాలన్నారు. ప్రతి ఏటా దాదాపు 8 మిలియన టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్లాస్టిక్ సంచి నగటున 12 నిమిషాలు ఉపయోగించబడుతుందన్నారు. కానీ కుళ్లిపోవడానికి 1000 సంవత్సరాలు పడుతుందన్నారు. ప్రపం చ వ్యాప్తంగా ప్రతి నిమిషానికి 1 మిలియన ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలవుతున్నాయన్నారు. 2050 నాటికి సముద్రంలో ప్లాస్టిక్ బరువు అన్ని చేపల బరువును మించి పోతుందన్నారు. బాధ్యత గల పౌరులు ఒక సారి ఉపయోగించే ప్లాస్టిక్‌లను తిరస్కరించాలని తెలిపారు. పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగం పూర్తి గా తగ్గిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లిలకు, పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి చేతి సంచులను ఇవ్వడం వలన ఈ తరాన్ని, వచ్చే తరాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, బండి రాధాకృష్ణ రెడ్డి, వీరు నాయుడు, అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

### గడపగడకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**- తాజా మాజీ సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09 (సూర్య సేన) :** అమలుచేయలేని హామీలతో గద్దెనెక్కి. ప్రజాపాలన పేరుతో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించిన కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ సూర్యాపేటలో జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక 9వ వార్డులో తాజా మాజీ సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుతో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట లో వాడవాడలా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని రంగాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలే స్వచ్ఛందంగా తమకు వివరిస్తున్నారన్నారు. ఆసరా పెన్షన్ అందుకుంటున్న వృద్ధుల నుంచి వికలాంగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కెసిఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇంకనుంచి ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో 9వ యూత్ అధ్యక్షులు మచ్చ రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు దుర్గయ్య, షేక్ అన్వర్ పాషా, అనుములపూరి నవీన్, కంకణాల సందీప్,పోతురాజు తిరుమల్, కొచ్చర్ల రాములు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం

**- 1962 పశువైద్య సిబ్బంది అరి గోస**
**- వేతనాలు రాక సమస్యలు ఎదుర్కొంటున్న సిబ్బంది**
**- ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న 1962 సిబ్బంది**




**హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** క్షేత్ర స్థాయిలో మూగ జీవాలకు రాష్ట్ర వ్యాప్తంగా 400మంది సిబ్బంది వైద్య సేవలు అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 2017 వ సంవత్సరంలో గ్రామాల్లో మూగజీవాల వైద్య సేవల కోసం 1962 పశు సంచార వాహన సేవలను నియోజకవర్గా నికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తం గా 100 వాహనాలు ఏర్పాటు చేసింది, సంచార పశువైద్య వాహనాల ద్వారా పాడి రైతుల రక్షణ మూగజీవాల వైద్య సేవలతో అందరి మన్ననలు పొందింది. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న 1962 సిబ్బందికి జీతాలు సమయానికి రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు న్నారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో జీవికే యాజమాన్యమే జీతాలు చెల్లిస్తూ వస్తున్న ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో కొన్ని నెలలుగా 1962 సిబ్బందికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారు. అంబులెన్స్ లో ఆధునీకరణ మందులు లేవు, పాడైపోయిన వాహనాలు. వైద్యులు సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులు విడుదల చేయలేదని ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న సిబ్బంది.



## ఆరు గ్యారెంటీల మాదిరిగానే బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీసీల మనోభావాలు ఆత్మగౌరవాన్నీ అగౌరవపరిచిన కాంగ్రెస్**
**- బీసీ రిజర్వేషన్ల కోసం బిఆర్ఎస్ ఎప్పుడు పోరాడుతుంది**
**- మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**

**భానుపురి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో పరోక్షంగా మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా బీసీలకు బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమని కోర్టులో జీవో 9 నిలబడదని తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వం నటించిందన్నారు. ఆర్టికల్ 9 సవరించి పార్లమెంటులో అనుమతి వస్తే తప్ప ఇది సాధ్యం కాదని బిఆర్ఎస్ మొదటి నుంచి చెబుతుందన్నారు. బిసి రిజర్వేషన్లు ఇచ్చామని ఏదో పోరాడమని చెప్పుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నటించిందని అన్నారు. కోర్టు స్థానిక సంస్థల నోటిఫికేషన్ నిలిపివేసిందని దీనికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. ఆరూ గ్యారంటీల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో బీసీల మనోభావాలను ఆత్మ గౌరవాన్ని అగౌరవపరిచిందన్నారు.

నోటిఫికేషన్ వెలువడటంతో ఎంతో మంది బీసీ అభ్యర్థులు డబ్బులు పోగొట్టకున్నారని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. బిఆర్ఎస్ మొదటి నుంచి చెబుతున్నట్లుగానే 42% రిజర్వేషన్లు వచ్చేందుకు పోరాడుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు మృతి కి సంతాపం

**- తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్రఅధ్యక్షుడు పోచంపల్లి రమణారావు**

**రంగారెడ్డి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సీనియర్ పాత్రికేయులుపంద్ర ప్రగడ లక్ష్మణరావు మరణం పాత్రికేయ మిత్రులకు ఎంతో వేదనను మిగిల్చింది. చాలాకాలం పత్రిక విలేకరిగా సేవలందించిన పంద్రప్రగడ లక్ష్మణరావు కి తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఒక పత్రిక ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగా రావు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు. రాష్ట్ర కోశాధికారి ఊరే ప్రసాదరావు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు. దేవులపల్లి అశోక్ కుమార్, గూడ జయరాం గుడా రాజేశ్వరరావు రాష్ట్ర ప్రచార ప్రచార సమన్వయకర్తమంత్రి ప్రగడశ్రీకాంత్ తదితరులు కన్నీటి నివాళులు అర్పించారు. వారి మరణం మాకు మనస్థాపానికి గురిచేసింది. వారి ఆత్మకు శాంతిచేకూరాలనికోరుకుంటూ. పంద్రప్రగడలక్ష్మణరావు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రంగారెడ్డి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినారు.



## డబ్బు కోసం స్నేహితుడే నరికి, ముక్కలు చేసిన వైనం

**ఖమ్మం, అక్టోబర్ 09 (సూర్య సేన) :** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. సెప్టెంబర్ 15న హైదరాబాద్కు వెళ్తున్నానని చెప్పి బయలుదేరిన వెంకటేశ్వర్లు(38) అదృశ్యమైన కేసులో ఆయన స్నేహితుడు అశోక్ ప్రధాన నిందితుడిగా తేలాడు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న నగదు కోసమే ఈ హత్యకు ప్లాన్ చేశాడు. సెప్టెంబర్ 16న వెంకటేశ్వర్లును తనపడేశాడు పిలిపించి నిద్రిస్తున్న సమయంలో ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత శరీరం భాగాలను బైక్పై ఖమ్మం శివారు ప్రాంతాల్లో పడేశాడు.




## గడపగడకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ..



**- ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు..**
**- హామీలన్నీ అమలుచేసే వరకు వదిలిపెట్టం : నిమ్మల శ్రీనివాస్ గౌడ్..**

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09 (సూర్య సేన) :** అమలుచేయలేని హామీలతో గద్దెనెక్కి. ప్రజాపాలన పేరుతో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించి.. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించిన కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ సూర్యాపేటలో జోరుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 26 వ వార్డులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట లో వాడవాడలా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామరు. ఈ కార్యక్రమానికి అన్ని రంగాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలే స్వచ్ఛందంగా తమకు వివరిస్తున్నారన్నారు. ఆసరా పెన్షన్ అందుకుంటున్న వృద్ధుల నుంచి వికలాంగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కెసిఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇంకనుంచి ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి అప్పారావు, రేపల్లె ఉపేందర్, లతీఫ్, వట్టే లింగరాజు, వెంపటి శ్రీనివాస్, నాగరాజు, సుదర్శన్, సఫియా, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలపై టిఎన్‌టియుసి తీవ్ర విమర్శలు



**హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఖండిస్తూ, దేశ రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన అవసరాన్ని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి పిలుపునిచ్చారు. గురువారం హుజూర్నగర్‌లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగంపై దాడిగా పరిగణించాలని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం ఎప్పుడూ పోరాడని ఆర్ఎస్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తోందని, దీంతో దేశంలో మత వైషమ్యాలు పెరుగుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించి, నెలకు కనీసం రూ26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, వెంకన్న, రాజేష్, నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన సమావేశం

**- మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి**

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09 (సూర్య సేన) :** సమాచార చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంతరెడ్డి అన్నారు.. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమములో పి ఐ ఓ ,ఏ .పి ఐ ఓ లకు హక్కు చట్టం పై అవగాహాన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన హక్కు దుర్వినియోగం కాకుండ ప్రజలు అవసరంగల సమాచారాన్ని మాత్రమే తీసుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో ఇఇ ఎమ్.కిరణ్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టిపిఒ సోమయ్య ,ఆర్వో కళ్యాణి,జెఏఓ సంగీత మాధురి,ఎస్.మాధవి ,ఎ.శ్రీను యమ్.డి.గౌసుద్దీన్,కృష్ణా,యాదగిరి,సమాచార హక్కు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉపేందర్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09 (సూర్య సేన) : ఉపేందర్18వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి గురువారం సూర్యాపేట పట్టణం జె జె నగర్ లోని వారి నివాసంలో పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు మరియు తన స్నేహితుల కలిసి కేక్ కట్ చేసి డాన్సులు, పాటలతో, మిత్రులు అందరం కలిసి అతన్ని సంతోష పెట్టాము అతన్ని ఆనందాన్ని పంచుకున్నారు.

# మళ్లీ భూసేకరణా...

**విజయవాడ, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిఫై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో కొంత భూమి ఇవ్వకపోవడం వల్ల.. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సంస్థలకు భూ కేటాయింపులు, రైతులకు స్థలాల కేటాయింపు వంటి పనులు ఆగిపోతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతోంది. ఎప్పటికీ రాజధాని అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల అమలు కోసం కంపెనీల చట్టం కింద ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు పౌరపాలక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే నిర్ణయించిన ఎనిమిది ప్రాజెక్టులతో పాటు భవిష్యత్తులో చేపట్టే ఇతర ప్రాజెక్టులు కూడా నిర్వహించనుంది. 10 కోట్ల రూపాయల షేర్ క్యాపిటల్ తో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉండనున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీలు, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, రోప్ వే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. ఇవన్నీ అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పాత్ర పోషించేవే. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ సరికొత్త విధానం కీలక పాత్ర పోషించనుంది.ప్రపంచ బ్యాంక్ బృందం ముందు రాజధాని అమరావతి రైతుల్లో కొందరు ప్రభుత్వ భూసమీకరణకు అంగీకరించడం లేదు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇవ్వబోమని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఈ భూములే జీవనోపాధి అని ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు. అంతేకాదు తాజాగా రాజధాని అమరావతిలో




పర్యటించిన వరల్డ్ బ్యాంకు అధికారులకు రైతులు సీఆర్డీఏ అధికారులపై ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన పసుపులేటి జమలయ్య, కలపా శరత్ కుమార్ లు మందడంలోని తన భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. దీంతో అమరావతి రాజధాని రైతులకు సంబంధించిన ఫిర్యాదును పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందంలోని సభ్యులు రైతులు ఇవ్వనని చెబుతున్న భూముల వివరాలను పరిశీలించాని సీఆర్డీఏ అధికారులను కోరారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులు కోరారు. దీంతో రెవెన్యూతో పాటు సీఆర్డీఏ అధికారులు నేడు భూముల ఇవ్వని రైతుల వివరాలతో పాటు సమగ్ర సర్వేను అమరావతి ప్రాంతంలో చేపట్టనున్నారు. గతంలో రాజధాని భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు కేటాయించలేదని, తమ భూమని ప్రభుత్వం తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారంటున్నారు. రాజధాని పరిసర ప్రాంతంలో రెవెన్యూ, సీఆర్డీఏ అధికారులు సర్వే చేపట్టనుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఫిర్యాదు చేసిన రైతులకు చెందిన భూములు కావని సీఆర్డీఏ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టం నుంచి సేకరించిన సమాచారాన్ని రైతులు ఇవ్వడంతో ప్రపంచ బ్యాంకు కూడా సర్వే చేయాలని పురమాయించింది. సర్వే తర్వాత ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఈ భూముల విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి సహకరిస్తూ అందరూ భూములు ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే కొందరు మాత్రం ససేమిరా అంటుండటంతో అధికారులకు తలనొప్పిగా మారింది.

# 13న సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభం

APCRDA


**అమరావతి, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** అమరావతిలో సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 13వ తేదీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సీఆర్డీఏ ఆఫీసు ప్రారంభం కానుంది. ఉదయం 9:54 నిమిషాలకు సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుంది. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసును మొత్తం ఏడు అంతస్తులలో నిర్మించారు. 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం కాగా.. మధ్యలో అధికారం చేతులు మారటంతో పనుల్లో జాప్యం జరిగింది. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకున్న సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం.. ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా అమరావతిలో ఓ కీలక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అమరావతిలో సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. వాస్తవానికి ఈ కార్యాలయాన్ని దసరా పండుగ సందర్భంగా ప్రారంభిస్తారని అనుకున్నారు. అయితే వివిధ కారణాలతో కొన్ని రోజులు ఆలస్యమైంది. తాజాగా అక్టోబర్ 13వ తేదీ ఉదయం 9 గంటల 54 నిమిషాలకు అమరావతి సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభించనున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది.సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కనే రాయపూడి సమీపంలో సీఆర్డీఏ కార్యాలయం నిర్మించారు. ఆకట్టుకునే ఇంటీరియర్ డిజైన్స్, ఆధునిక నిర్మాణ శైలితో సీఆర్డీఏ ఆఫీసు నిర్మించారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత సీఆర్డీఏ కార్యకలాపాలువిజయవాడ నుంచి అమరావతికి మారనున్నాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ ఆఫీసు పనులు ప్రారంభించారు. 2019 నాటికి గ్రౌండ్ ఫ్లోర్, ఏడు అంతస్తుల స్ట్రక్చర్ పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం చంద్రబాబు నాయుడు.. అమరావతి పునర్నిర్మాణ పనులకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. 2024 అక్టోబరు నెలలో పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ప్రజాభిప్రాయం ద్వారా పది నమూనాల నుంచి ఒకదానిని ఎంపిక చేశారు. ఆ డిజైన్ ప్రకారం. భవనం ఎలివేషన్ రూపొందించారు.మరోవైపు సీఆర్డీఏ ఆఫీసులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మొత్తం 4.23 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. బిల్డప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు కాగా.. ఏడు అంతస్తులలో దీనిని నిర్మించారు. ప్రతి అంతస్తు 33 వేల చదరపు అడుగులు ఉంటుంది. సీఆర్డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులను ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. సౌండ్ ప్రూఫ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారు.అమరావతిలో ట్రాఫిక్, వాతావరణం, పారిశుద్ధ్యం వంటి అంశాలను ఈ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసే ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో అమరావతిలోని ప్రముఖ నిర్మాణాల మైక్రో డిజైన్లను అందుబాటులో ఉంచుతారు. సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, ముఖ్యమంత్రి నివాసం, రాజ్ భవన్ వంటి నిర్మాణాలు మైక్రో డిజైన్లను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఉంచుతారు.మొదటి అంతస్తులో సమావేశ మందిరాలు ఉంటాయి. రెండు, మూడు, ఐదు అంతస్తులు సీఆర్డీఏ ఉపయోగించుకుంటుంది. నాలుగో అంతస్తులో సీడీఎంఏ (పురపాలక శాఖ డైరెక్టరేట్), ఆరో అంతస్తులో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏడో అంతస్తులో పురపాలక శాఖ మంత్రి పేషీతో పాటుగా పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ, ప్రజారోగ్య శాఖ ఈఎన్‌సీ, ఇతర కార్యాలయాలు ఉంటాయి.ప్రారంభం తర్వాత, సీఆర్‌డీఏ, ౦ఆఅఒ, అఆఓం వంటి విభాగాలు, మున్సిపల్ ఆఫీసులు, ఊసీఆలు ఈ భవనానికి మారుస్తారు. ప్రస్తుతం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఉన్న సీఆర్‌డీఏ తాత్కాలిక కార్యాలయాన్ని ఓఇఖఓంకు అప్పగించనున్నారు.

# నవీన్ యాదవ్ కే టిక్కెట్

**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మొదటి నుంచి నవీన్ యాదవ్ ను అభ్యర్థిగా ప్రాజెక్ట్ చేస్తూ వచ్చారు. హైకమాండ్ అంగీకరించింది. జూబ్లీహిల్స్ లో చిన్న శ్రీశైలం యాదవ్ పేరు తెలియని వారు ఉండరు. సినీ ఇండస్ట్రీ మొత్తం ఆయనంటే భయంతో కూడిన గౌరవం ఇస్తుంది. అయితే ఆ గౌరవం భయం వచ్చిందని అంటారు. ఆయనకు అక్కడ రౌడీగా పేరు ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న ఆయన కుమారుడే నవీన్ యాదవ్. బస్తీల్లో పట్టు ఉన్న కుటుంబం. ముస్లిం వర్గాల్లోనూ వారికి పట్టు ఉంది. వారి ఇమేజ్ కారణంగా ప్రధాన పార్టీలు టిక్కెట్ ఇచ్చేవి కావని చెబుతారు.

# ఆర్డీఆర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**తుంగతుర్తి ప్రతినిధి, అక్టోబర్ 09 (సూర్య సేన) :** మాజీ మంత్రి రాంరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడైన సర్వోత్తమ్ రెడ్డికి ఏఐసిసి ప్రతినిధి గంపా వేణుగోపాల్ ద్వారా గురువారం సంతాపసందేశం పంపారు. స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేశారని, తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల ప్రజల కోసం ఎంతో కృషి చేశారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలన్నారు.



# రిజర్వేషన్ల హామీ నెరవేర్చడానికే తంటాలు

**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. ఉదయం పదిన్నర గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం హైకోర్టులో రిజర్వేషన్ల జీవోపై విచారణ ముగిసింది. సాధారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత కోర్టులు జోక్యం చేసుకోవు. అందుకే ప్రక్రియ ఎన్నికల వరకూ జరుగుతుందని నమ్ముతున్నారు. కానీ న్యాయపరిశీలనలో రిజర్వేషన్ల జీవో నిలబడలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లకుండా పోతుంది. ఎందుకంటే ఆ రిజర్వేషన్ల జీవో ఆధారంగానే ఎన్నికల జీవో ఇచ్చారు. ఆ జీవో చెల్లనప్పుడు ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లదు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పటికీ స్థానిక ఎన్నికల ప్రక్రియను నమ్మలేకపోతున్నాయి. నామినేషన్ల గడువు ప్రారంభమైన వెంటనే .. తమ పార్టీ నేతలతో నామినేషన్లు వేయించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇది ఓ రకంగా రాజకీయంగా ఒత్తిడి పెంచే వ్యూహమే. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇస్తే.. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే అధికారం కోర్టులకు లేదని వాదించే ఓ ఆప్షన్ అధికార కాంగ్రెస్ పార్టీ వద్ద ఉంటుంది. కానీ కాంగ్రెస్ నేతలకూ ఈ ఎన్నికల చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. నామినేషన్లు వేసి ఖర్చులు పెట్టుకున్న తర్వాత అవి చెల్లకుండా పోతే నష్టపోతారు. ఇతర పార్టీలు ఈ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. రిజర్వేషన్ల జీవో ఇవ్వడానికి ప్రాతిపదిక అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు. ఆ బిల్లులను గవర్నర్ అధికారింగా ఆమోదించలేదు. అలాంటప్పుడు జీవో ఎలా ఇవ్వగలన్న ప్రశ్న వస్తోంది. గతంలో ఇలాంటి జీవోలు వచ్చినప్పుడు న్యాయపరిశీలనలో నిలబడలేదు. ఆ జీవో బేస్ గా చేసుకుని



నిర్వహించిన ఎన్నికలు కూడా చెల్లలేదు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇదే విషయాన్ని బహిరంగంగానే చెప్పారు. తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని..ఈ జీవో ఆధారంగా జరిగే ఎన్నికలు చెల్లవని ఆయన తేల్చేశారు. అయన స్వయంగా బీసీ వర్గానికి చెందిన నేత. బీసీ రిజర్వేషన్లకు ఆయన వ్యతిరేకమయ్యే అవకాశం లేదు. రాజకీయంగా ఉన్న అనివార్యతలపైనే ఆయన మాట్లాడారు. అయితే ఆయన బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శలకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చట్టపరంగా లేని అవకాశాలని కల్పించుకునే ప్రయత్నం చేస్తోంది. తాత్కలికంగా వారి ప్రయత్నాలు ముందుకు సాగవచ్చు కానీ అంతిమంగా ఔట్ పుట్ మాత్రం నిరాశ పరుస్తుందని గతంలో జరిగిన పరిణామాలు నిరూపిస్తున్నాయని రాజకీయవర్గాలు అంటున్నాయి. సెంటిమెంట్ రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద రిస్క్ తీసుకుంటోందని అంటున్నారు. చట్టపరంగా జరగవని తెలినప్పుడు... పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న వాదన ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాత్రం ఏటికి ఎదురీదే ప్రయత్నాలే చేస్తున్నారు.

# లగ్జరీ కార్లతో ఈడీ రైడ్స్...

## 200 కార్లు ఉన్నట్టు అంచనా

**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** అకస్మాత్తుగా మలయాళం ఫిలిం ఇండస్ట్రీ ప్రముఖులపై ఈడీ ఆదిలాకారులు సోదాలు నిర్వహించడం మొదలు పెట్టారు. ముందుగా మలయాళం సూపర్ స్టార్ మమ్మూటీకి సంబంధించి చెన్నై లో ఒక ఆఫీస్ ఉంది. అక్కడ ఈడీ అధికారులు బుధవారం రోజున సోదాలు నిర్వహిస్తున్నారు. అంతే కాదు మమ్మూటీతో పాటు అతని తనయుడు దుల్కర్ సల్మాన్ పై కూడా ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారు. రీసెంట్ గానే ఈయన నిర్మాతగా 'లోక' అనే చిత్రం తో భారీ ఇండస్ట్రీ హిట్ ని అందుకున్నాడు. అతి తక్కువ బడ్జెట్ లో తీసిన ఈ చిత్రం, ఫుల్ రన్ లో 300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ విషయం స్వయంగా దుల్కర్ సల్మాన్ నిర్మాణ సంస్థ ప్రకటించడం తో టాక్సులు సరిగా కట్టారా లేదా అని సోదాలు చేయడానికి వచ్చినట్టు చెప్తున్నారు.అంతే కాదు దుల్కర్ సల్మాన్ , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి హీరోలపై లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్నారు అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ సమాచారం ఈడీ అధికారులకు అందడంతో ఆ కోణంలో కూడా సోదారు నిర్వహించారు. ఇలా 'ఆపరేషన్ సుకుమార్' ప్రేతో దేశం లోని ప్రముఖుల ఇళ్లపై సోదాలు నిర్వహిస్తూ సంచలనం సృష్టిస్తున్నారు ఈడీ అధికారులు. మొత్తం 17 ప్రాంతాల్లో ఏకకాలం లో సోదాలు జరుగుతున్నాయి. సోదాలు నిర్వహించిన తర్వాత విచారణలో ఏమి తెలిసాయి అనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. త్వరలోనే ఈడీ అధికారులు మన టాలీవుడ్ లో కూడా సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆపరేషన్ నమ్‌ఖోర్ పేరుతో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ గతంలో దాదాపు 150?200 లగ్జరీ కార్లను గుర్తించింది. ఆ దాడుల సమయంలో దుల్కర్ సల్మాన్, అమిత్ చక్కలక్కల్ వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తర్వాత దుల్కర్ సల్మాన్ తన కార్లను విడుదల చేయాలని కోరుతూ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. వాహనాల అక్రమ రవాణాకేసును కొన్నాళ్లుగా సీరియస్‌గా తీసుకున్న ఈడీ.. భూటాన్ నుంచి దేశంలోకి ప్రీ ఓన్డ్ లగ్జరీ వాహనాలను విదేశీ మారక లావాదేవీలతో కొనుగోలు చేస్తున్నారని కనిపెట్టింది. దాంతో ఫెమా కూడా ఎంటరైంది.దక్షిణాదిలో ప్రేక్షకాదరణ పొందిన స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ లగ్జరీ కారు అక్రమ రవాణా కేసులో చిక్కుకోవడం సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపుతోంది. కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో దుల్కర్ సల్మాన్ 2004 మోడల్ ల్యాండ్ రోవర్ డిఫెండర్ ఎస్‌యూవీ కూడా ఉంది. ఒక్క కేరళ రాష్ట్రంలోనే అక్రమంగా దిగుమతి చేసుకున్న 150 నుంచి 200దాకా లగ్జరీ కార్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కేవలం పన్ను ఎగవేత అంశమే కాదు.. దీని వెనుక మనీలాండరింగ్ కూడా జరిగిందని కస్టమ్స్ అనుమానిస్తోంది. స్వాధీనం చేసుకున్న వాహనాల పత్రాలను కస్టమ్స్ అధికారులు పరిశీలిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో సహా వాహన యజమానులందరికీ సమన్లు జారీ చేసి, వారి స్టేట్మెంట్లు నమోదు చేయబోతున్నారు దర్యాప్తు అధికారులు.ఈ ఏడాది ప్రారంభం లో దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్, యూవీ క్రియేషన్స్, గీత ఆర్ట్స్ వంటి సంస్థలపై ఐటీ సోదాలు నిర్వహించారు. అవినీతి చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోవడం తో ఐటీ అధికారులు వీళ్లకు క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు ఇంకా ఎవరిని టార్గెట్ చేయబోతున్నారో చూడాలి.

# పక్కాగా టీటీడీపీ ప్లాన్...

**హైదరాబాద్, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చింది. ఎన్నో సంక్షోభాలను దాటుకొని ప్రధాన పార్టీగా నాలుగు దశాబ్దాల పాటు తన ఉనికి చాటుకుంటూ వస్తోంది. కానీ తెలంగాణలో ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. కనీసం ఆ పార్టీ విభాగానికి తెలంగాణ నుంచి అధ్యక్షుడు లేకపోవడం గమనార్హం. చివరిగా కాసాని జ్ఞానేశ్వర్ 2023 ఎన్నికల వరకు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉండేవారు. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయడానికి నిరాకరించడంతో ఆయన తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అది మొదలు ఎంతవరకు అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు. ఇది నిజంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద లోటు తెలంగాణలో.. తాజాగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సెటిలర్స్ ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం




పార్టీ తప్పకుండా పోటీ చేయాలని తెలంగాణ నేతలు కోరారు. కానీ పార్టీ అధినేత చంద్రబాబు నో చెప్పారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి చాలా చరిత్ర ఉంది. బలమైన ఓటు బ్యాంకు దాని సొంతం. కానీ కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో దెబ్బ తగులుతూ వస్తోంది.

# రూ.7,499కే మోటో కొత్త ఫోన్.. 50ఎంపీ కెమెరా

**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ కంపెనీ మోటోరోలా మరో బడ్జెట్‌తో భారత మార్కెట్లోకి వచ్చింది. దేశీయ మొబైల్ మార్కెట్లోకి సరికొత్త స్మార్ట్ ఫోన్ విడుదల చేసింది.తక్కువ ధరలో మంచి ఫీచర్లతో ఫోన్ కోసం చూస్తున్న వారికి ఇది బిగ్ డీల్ అని చెప్పవచ్చు. మోటోరోలా జీ06 పవర్ పేరుతో ఈ బడ్జెట్ ఫోన్ లాంచ్ చేసింది. ఈ ఫోన్ ప్రారంభ ధర రూ.7,499గా ఉన్నట్లు కంపెనీ తెలిపింది. దేశీయ మార్కెట్లో తక్కువ ధరలోనే బెస్ట్ ఫీచర్లు ఉన్న ఫోన్‌గా చెప్పవచ్చు. మరి ఈ ఫోన్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకున ప్రయత్నం చేద్దాం. మోటోరోలా జీ06 పవర్ పేరుతో వచ్చిన ఈ ఫోన్‌లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 ఎంపీ కెమెరాతో ఈ ఫోన్ తీసుకురావడం గమనార్హం. ఎంట్రీ లెవెల్ ఫోన్స్ కోసం చూస్తున్న వారికి బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు.
దీని ధర రూ. 7,499గా కంపెనీ పేర్కొంది. 4జీబీం 64జీబీ సింగిల్ వేరియంట్లో ఈ ఫోన్ అందుబాటులో ఉందని తెలిపింది. మోటోరోలా అధికారిక వెబ్‌సైట్‌తో పాటుగా ఫ్లిప్ కార్ట్‌లోనూ కొనుగోలు చేయవచ్చని తెలిపింది. అలాగే రిటైల్ స్టోర్లలోనూ ఫోన్లు అందుబాటులో ఉంటాయని, అక్టోబర్ 11వ తేదీ నుంచి ఈ ఫోన్ కొనుగోలు చేయవచ్చని తెలిపింది. మోటోరోలా జీ06 పవర్‌లో 6.88 ఇంచుల హెచ్‌డీ ప్లస్ డిస్ ప్లే ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 డిస్ ప్లే ప్రొటెక్షన్ కలిగి ఉంటుంది. 120హెచ్‌జడ్ రిఫ్రెష్ రేటు, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ రేటు కలిగి ఉంటుంది. ఇందులో మీడియా టెక్ హీలియో జీ81 ఎక్స్ ట్రీమ్ ప్రాసెసర్ ఉంటుందని కంపెనీ తెలిపింది. ఫోన్ వెనక భాగంలో 50 ఎంపీ మెయిన్ రేర్ కెమెరా ఉంటుంది. 8 ఎంపీ సెల్ఫీ కెమెరా అందించారు. 7000 ఎంఏహెచ్ బ్యాటరీ 18వాట్ ఛార్జింగ్ సపోర్ట్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ పెంటోన్ లారెల్ ఓక్, పెంటోన్ టెండ్రిల్, పెంటోన్ టేప్ స్ట్రీ రంగుల్లో లభిస్తోంది. మోటోరోలా జీ06 పవర్ పేరుతో వచ్చిన ఈ ఫోన్‌లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 ఎంపీ కెమెరాతో ఈ ఫోన్ తీసుకురావడం గమనార్హం. ఎంట్రీ లెవెల్ ఫోన్స్ కోసం చూస్తున్న వారికి బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. దీని ధర రూ. 7,499గా కంపెనీ పేర్కొంది. 4జీబీం 64జీబీ సింగిల్ వేరియంట్లో ఈ ఫోన్ అందుబాటులో ఉందని తెలిపింది. మోటోరోలా అధికారిక వెబ్‌సైట్‌తో పాటుగా ఫ్లిప్ కార్ట్‌లోనూ కొనుగోలు చేయవచ్చని తెలిపింది.




## ఫిన్‌ప్లూయెన్సర్ కంటెంట్‌ను ట్రాక్ చేసేందుకు ఏఐ టూల్ తీసుకొస్తున్న సెబీ




**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చట్టవిరుద్ధమైన లేదా తప్పుదారి పట్టించే యాడ్స్, సోషల్ మీడియా కంటెంట్‌ను గుర్తించి సమీక్షించడానికి కృత్రిమ మేధస్సు(ఏఐ)తో కూడిన వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీనికి రెగ్యులేటరీ ఏఐ-డ్రివెన్ అడ్వర్టైజ్‌మెంట్ రివ్యూయర్ (రా(ఏఐ)డార్) అనే పేరు పెట్టింది. ఈ టూల్ ఆన్‌లైన్‌లో పెట్టుబడుల గురించి ఉండే అన్ని రకాల కంటెంట్‌ను పరిశీలిస్తుంది. వాటిలో తప్పుడు, ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తక్షణం కనిపెడుతుంది. ఇటీవల సెబీ ట్రేడింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) పత్రాలను ప్రాసెస్ చేయడానికి, మార్కెట్ తీరును విశ్లేషించడానికి, పెట్టుబడుల సలహాదారులు, పరిశోధన విశ్లేషకులను పరిశీలించడానికి ఇన్-హౌస్ ఏఐ సాధనాల వినియోగాన్ని క్రమంగా విస్తరిస్తోంది. ఇటీవల, సెబీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఇప్పటికే 1,00,000 కంటే ఎక్కువ అనుమానాస్పద పోస్ట్‌లను కనిపెట్టింది. వాటిని తొలగించడానికి మెటా, గూగుల్ వంటి కంపెనీలతో సెబీ కలిసి పనిచేస్తోంది. రా(ఏఐ)డార్‌తో సెబీ తప్పుదోవ పట్టించే పోస్ట్‌లను వేగంగా పట్టుకోవాలని, తప్పుడు హామీ లేదా చెడు సలహాల ద్వారా తప్పుదారి పట్టకుండా సాధారణ పెట్టుబడిదారులను రక్షించాలని ఆశిస్తోంది.

## ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ పరిధిలోకి కేంద్ర, రాష్ట్ర సహకార బ్యాంకులు




**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు ఈ ఏడాది నవంబర్ 1 నుంచి అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి వస్తాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మంగళవారం వెల్లడించింది.దీంతో ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ పథకం కిందకు కమర్షియల్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు, షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు, రూ. 50 కోట్ల డిపాజిట్ పరిమాణం కలిగిన నాన్-షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు వస్తాయి. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు తప్ప అన్ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఈ పథకంలో చేరతాయి. వారు కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించేందుకు, కస్టమర్ ఇంటర్‌ఫేస్‌కు అర్హత పొందుతాయి. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు కూడా అంబుడ్స్‌మన్ కిందకు వస్తాయి. వీటిని అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఎక్కువ రక్షణ లభిస్తుంది. దీనికి ముందు, అనేక సహకార బ్యాంకులు ఆర్‌బీఐ ఫిర్యాదుల పథకం కిందకు చేరలేదు. కొన్ని సంస్థలు పాక్షికంగా మాత్రమే కవర్ అయ్యాయి. తాజా మార్పుతో ఎక్కువ మంది కస్టమర్‌లు తమ బ్యాంకు నుంచి ఏవైనా లోపాలు, సేవలు లభించకపోతే పరిష్కారం, పరిహారం కోరే అవకాశాన్ని పొందుతారు. తద్వారా బ్యాంకులు మరింత జవాబుదారీని కలిగి ఉంటాయి. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు తప్ప అన్ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఈ పథకంలో చేరతాయి. వారు కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించేందుకు, కస్టమర్ ఇంటర్‌ఫేస్‌కు అర్హత పొందుతాయి. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు కూడా అంబుడ్స్‌మన్ కిందకు వస్తాయి. వీటిని అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఎక్కువ రక్షణ లభిస్తుంది.

# 2026లో జీతాలు సగటున 9 శాతం పెరగొచ్చు




**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** వచ్చే ఏడాది దేశంలో వివిధ రంగాల్లోని ఉద్యోగుల జీతాలు సగటున 9 శాతం పెరగవచ్చని కన్సల్టింగ్ సంస్థ అయాన్ సర్వే తెలిపింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి నెమ్మదించినప్పటికీ, 2025లో వాస్తవంగా పెంచిన 8.9 శాతం కంటే 2026లో స్వల్పంగా వేతనాలు పెరుగుతాయి. అంతర్జాతీయంగానే కాకుండా దేశీయంగా కూడా అన్ని రంగాలపై సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్ స్థిరమైన ఆర్థిక వృద్ధిని, ద్రవ్యోల్బణ నియంత్రణను కలిగి ఉంది. దీంతో అనేక కంపెనీలు అవకాశాలను ఉపయోగించుకునే క్రమంలో ఉద్యోగులకు మెరుగైన జీతాలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని ట్యాలెంట్ సొల్యూషన్స్ పార్ట్‌నర్ రూపాంక్ చౌదరీ అన్నారు. అయితే, కోవిడ్ మహమ్మారి వచ్చిన 2020ని మినహాయించి, భారత్‌లో సగటు జీతం పెరుగుదల 9 శాతం నమోదవడం గత 15 ఏళ్లలోనే అత్యల్పమని అయాన్ అభిప్రాయపడింది. పెరుగుతున్న ఖర్చులు, నిర్వహణ ఒత్తిళ్లు, ఈ ఏడాది ప్రారంభంలో మొదలైన ప్రపంచ అనిశ్చితి కారణంగా జీతాల పెరుగుదల కొంత తగ్గిందని నివేదిక అభిప్రాయపడింది. ఓవైపు వేతన పెరుగుదల తగ్గుతుంటే, కంపెనీలు మెరుగైన పనితీరు ఉన్న, ప్రత్యేక నైపుణ్యం ఉన్న ఉద్యోగులకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది ముఖ్యమైన స్కిల్స్ ఉన్నవారిని కాపాడుకోవడానికి కంపెనీ ప్రయత్నానికి సంకేతమని ట్యాలెంట్ సొల్యూషన్స్ అసోసియేట్ పార్ట్‌నర్ అమిత్ ఓట్వానీ పేర్కొన్నారు. రంగాల వారీగా చూస్తే, రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో అత్యధికంగా 10.9 శాతం మేర జీతాలు పెరగనున్నాయి. అత్యధికంగా సీనియర్, మిడిల్ మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉన్న ఉద్యోగులకు 8.5-8.9 శాతం మేర జీతాలు పెరగనున్నాయని నివేదిక వెల్లడించింది.

## భారత వృద్ధి అంచనాను 6.5 శాతానికి పెంచిన ప్రపంచ బ్యాంక్....

**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచుతున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం వెల్లడించింది. భారతీయ వస్తువులపై అమెరికా అధిక సుంకాలను విధించడంతో 2026-27లో వృద్ధి 6.3 శాతానికి పరిమితం అవుతుందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో వినియోగం పటిష్ఠంగా ఉండటంతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంకు తన దక్షిణాసియా ఔట్‌లుక్‌లో పేర్కొంది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు కార్యకలాపాలకు మద్దతు ఇస్తాయని భావిస్తున్నారు. అయితే, అమెరికాకు భారత్ చేసే వస్తువుల ఎగుమతుల్లో మూడింట ఒక వంతుపై 50 శాతం సుంకం విధించిన ఫలితంగా వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాలను తగ్గించినట్టు నివేదిక తెలిపింది. ఇదే




నివేదికలో 2025 ఏడాదికి గానూ దక్షిణాసియా వృద్ధి 6.6 శాతానికి చేరుకుంటుందని, 2026లో 5.8 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇందుకు ప్రధానంగా భారత్‌పై అమెరికా సుంకాల ప్రభావం కీలక కారణమని నివేదిక వెల్లడించింది.

## బంగారంపై టాక్స్ రూల్స్ మారాయి...



**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** బంగారం ధరలు కొంత కాలంగా పెరుగుతూనే ఉన్నాయి. కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ధర చూస్తే చుక్కలు కనిపిస్తున్నాయి. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ. 1 లక్ష మార్కు చేరుకున్నప్పుడే షాకైన జనం.. తర్వాత 22 క్యారెట్ల గోల్డ్ జువెల్లరీ రేటు కూడా రూ. 1 లక్ష మార్కు దాటి ఇప్పుడు రూ. 1.10 లక్షలపైన ఉంది. దీంతో మరింత బెంబేలెత్తిపోతున్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్లోనూ గోల్డ్ రేట్లు ఆల్ టైమ్ రికార్డు గరిష్టాలకు చేరాయి. అమెరికా షట్ డౌన్ సహా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుండటం వంటి కారణాలతో పెట్టుబడిదారులు.. బంగారంపై ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో ధర ఇంకా పెరుగుతోంది. అయినప్పటికీ.. ఇక్కడ ఇన్వెస్టర్లు మంచిగా లాభపడుతున్నారని చెప్పొచ్చు. దీంతో భౌతిక బంగారం కొనుగోలు చేసిన వారికి.. ఇతర పెట్టుబడి సాధనాల్లో బంగారంపై ఇన్వెస్ట్ చేసిన వారికి కూడా మంచి లాభాలే వచ్చాయి. ఇక్కడ మీరు బంగారం విక్రయిస్తే వచ్చే లాభాలపై పన్ను చెల్లించాలన్న సంగతి తెలుసా. దీనికి కొన్ని పరిమితులు ఉంటాయి. 2024, జులై 23 నుంచి గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ గెయిన్స్‌పై కొత్త టాక్స్ రూల్స్ అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా ఇక్కడ దీర్ఘకాలిక మూలధన లాభాలపై టాక్స్ గురించి మాట్లాడుకోవాలి. బంగారు ఆభరణాలు అయినా, డిజిటల్ పెట్టుబడులు అయినా.. విక్రయించినప్పుడు లాభాలపైన ఎంత పన్ను కట్టాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు బంగారం కొనుగోలు చేసినప్పుడు ఆదాయపు పన్ను వర్తించదు. కానీ ఇక్కడ జీఎస్టీ పడుతుంది. ఇది 3 శాతంగా ఉంటుంది. ఇంకా నగలు కొనుగోలు చేసే సమయంలో.. మేకింగ్ ఛార్జీలపై మరో 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇక విక్రయించే విషయానికి వస్తే.. కొత్త రూల్స్ కింద ఇండెక్సేషన్ బెనిఫిట్ (ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం) తొలగించారు. మీరు భౌతిక బంగారం అంటే జువెల్లరీ, కడ్డీలు వంటి వాటిల్లో 24 నెలల్లోపు హెూల్డింగ్ చేస్తే.. ఇక్కడ షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ పన్ను శ్లాబు ప్రకారం చెల్లించాలి. 24 నెలలు దాటితే ఇక్కడ లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ 12.5 శాతంగా ఉంది. గోల్డ్ ఈటీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్‌లో 12 నెలలలోపు విక్రయిస్తే.. ఇక్కడ పన్ను శ్లాబుల ప్రకారం.. షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ పడుతుంది. 12 నెలలు దాటితే 12.5 శాతం లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ చెల్లించాలి. ఇక్కడ షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ అంటే.. మీకు ఇక్కడ వచ్చిన లాభాల్ని.. మీ మొత్తం ఆదాయంలో కలుపుతారు. అప్పుడు ఆదాయపు పన్ను విధానాల్లోని టాక్స్ శ్లాబుల ఆధారంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మీరు బంగారం కొనుగోలు చేసినప్పుడు ఆదాయపు పన్ను వర్తించదు. కానీ ఇక్కడ జీఎస్టీ పడుతుంది. ఇది 3 శాతంగా ఉంటుంది. ఇంకా నగలు కొనుగోలు చేసే సమయంలో.. మేకింగ్ ఛార్జీలపై మరో 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.
ఇక విక్రయించే విషయానికి వస్తే.. కొత్త రూల్స్ కింద ఇండెక్సేషన్ బెనిఫిట్ (ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం) తొలగించారు. మీరు భౌతిక బంగారం అంటే జువెల్లరీ, కడ్డీలు వంటి వాటిల్లో 24 నెలల్లోపు హెూల్డింగ్ చేస్తే.. ఇక్కడ షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ పన్ను శ్లాబు ప్రకారం చెల్లించాలి.

## హెచ్‌సీఎల్ టెక్‌కు గుర్తింపు.. వరల్డ్స్ మోస్ట్ సస్టయినబుల్ కంపెనీస్2025 చోటు




**ముంబై, అక్టోబర్, 9 (సూర్యసేన ప్రతినిధి):** గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్‌టెక్‌కు టైమ్ మ్యాగజైన్ రెండు గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో స్థానం కల్పించింది. 'వరల్డ్స్ బెస్ట్ కంపెనీస్ 2025', 'వరల్డ్స్ మోస్ట్ సస్టయినబుల్ కంపెనీస్ 2025' ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకుంది.'వరల్డ్స్ బెస్ట్ కంపెనీస్ 2025'లో వరుసగా రెండో ఏడాది కూడా చేరింది. ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో గ్లోబల్? టాప్-20 కంపెనీల్లో స్థానం దక్కించుకుంది. 'వరల్డ్స్ మోస్ట్ సస్టైనబుల్ కంపెనీస్ 2025'లో ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో టాప్-15లో నిలిచింది. వివో వీ60ఈ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. 200ఎంపీ అల్ట్రా-క్లియర్ మెయిన్ కెమెరా, ఏఐ ఫెస్టివల్, పోర్ట్రెయిట్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీనిలోని 6500ఎంఏహెచ్ బ్యాటరీకి 90 వాట్ల ఫ్లాష్‌చార్జింగ్ సదుపాయం ఇచ్చారు. వీ60ఈలో ఏఐ ఇమేజ్? ఎక్స్‌పాండర్? వంటి స్మార్ట్ ఏఐ ఫీచర్లు ఉన్నాయి. మీడియాటెక్? డైమెన్సిటీ 7360 టర్బో ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ధర ధర రూ. 29,999 నుంచి ప్రారంభమవుతుంది. పండుగ సీజన్ సందర్భంగా, ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా 'మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్'ను తిరిగి తీసుకువచ్చింది. ఈ నగలను 95శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో తయారు చేశారు. కొత్త కలెక్షన్‌లో స్కల్ప్?చరల్? లింక్ బ్రాస్‌లెట్‌లు, డ్యూయల్-టోన్ పీస్‌లు ఉన్నాయి. వీటిని కొన్న వాళ్లు 2026 ప్రారంభంలో ముంబైలో జరగనున్న కార్యక్రమంలో ఎంఎస్ ధోనిని కలుసుకునే అవకాశం ఉంటుంది. విప్రో కన్స్యూమర్ కేర్ మ్యాక్స్ క్లీన్, 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్‌ను విడుదల చేసింది. ఇది క్రిములనూ, కీటకాలనూ తరిమి కొడుతుంది.
'వరల్డ్స్ బెస్ట్ కంపెనీస్ 2025'లో వరుసగా రెండో ఏడాది కూడా చేరింది. ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో గ్లోబల్? టాప్-20 కంపెనీల్లో స్థానం దక్కించుకుంది. 'వరల్డ్స్ మోస్ట్ సస్టైనబుల్ కంపెనీస్ 2025'లో ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో టాప్-15లో నిలిచింది. వివో వీ60ఈ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. 200ఎంపీ అల్ట్రా-క్లియర్ మెయిన్ కెమెరా, ఏఐ ఫెస్టివల్, పోర్ట్రెయిట్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీనిలోని 6500ఎంఏహెచ్ బ్యాటరీకి 90 వాట్ల ఫ్లాష్‌చార్జింగ్ సదుపాయం ఇచ్చారు. వీ60ఈలో ఏఐ ఇమేజ్? ఎక్స్‌పాండర్? వంటి స్మార్ట్ ఏఐ ఫీచర్లు ఉన్నాయి. మీడియాటెక్? డైమెన్సిటీ 7360 టర్బో ప్రాసెసర్‌తో పనిచేస్తుంది.

## నిన్నే పెళ్లాడతా జోడి...

# మరోసారి?



అక్కినేని నాగార్జున అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేని స్పెషల్ మూవీ నిన్నే పెళ్లాడతా. కృష్ణవంశీ దర్శకత్వంలో 1996లో విడుదలైన ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కమర్షియల్ సినిమాల రికార్డులు బద్దలు కొట్టడం గురించి మీడియాలో కథలు కథలుగా వచ్చేవి. అప్పటికి అయిదు సంవత్సరాల క్రితమే కూలి నెంబర్ వన్ తో టాలీవుడ్ కు పరిచయమైన హీరోయిన్ టబుకి అతి పెద్ద బ్రేక్ ఇచ్చిన చిత్రం నిన్నే పెళ్లాడతా. ఇప్పటికీ ఇందులో ఉండే కామెడీ, కుటుంబ అంశాలు, సందీప్ చౌతా పాటలు ఎవర్ గ్రీన్ అనిపిస్తాయి. ఇక నాగార్జున, టబు జోడి ఎంత క్యూట్ గా ఉండేదో అంతే హాట్ ఫేవరెట్ గా యూత్ లో నిలిచిపోయింది. టబు నిన్నే పెళ్లాడతాలో చేయకముందు సిసింద్రీలో స్పెషల్ సాంగ్ చేసింది. అది కూడా నాగ్ కోసమే. తర్వాత ఈ కాంబో ఒక్కసారి మాత్రమే సాధ్యమయ్యింది. ఆవిడా మా ఆవిడే యావరేజ్ ఫలితం అందుకున్నాక మళ్ళీ ఈ కలయిక తెరమీద కనిపించలేదు. టబు బాలకృష్ణతో చెన్నకేశవరెడ్డి %-% పాండురంగడు, చిరంజీవితో అందరివాడు, రవితేజ షాక్ లో సపోర్టింగ్ రోల్ చేసింది కానీ ఆపై పూర్తిగా హిందీకె పరిమితమయ్యింది. అల వైకుంఠపురములో కోసం మళ్ళీ తిరిగి వచ్చి ఇప్పుడు విజయ్ సేతుపతి %-% పూరి జగన్నాథ్ మూవీలో మరో ముఖ్యమైన పాత్ర చేస్తోంది. ఇదంతా టబుకి సంబంధించిన ప్రస్తుత ట్రాక్ రికార్డు. ఇంత కాలం తర్వాత నిన్నే పెళ్లాడతా జోడి తెరమీద కనిపించబోతున్నారని వినికిడి. ఆర్ కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న నాగర్జున వందో సినిమాలో టబుని ఒక కీలకమైన క్యారెక్టర్ కోసం తీసుకున్నారట. హీరోయిన్ గా కాదులెండి. ప్రాధాన్యం దృష్ట్యా నాగ్ అడగ్గానే ఒప్పుకుందని ఇన్ సైడ్ టాక్. ఇంకా అఫీషియల్ గా వెల్లడించలేదు కానీ త్వరలోనే ప్రకటన రావొచ్చు. సైలెంట్ గా పూజా కార్యక్రమాలతో కింగ్ 100 మొదలుపెట్టిన నాగ్ షూటింగ్ కూడా అంతే గుంభనంగా చేసేలా ఉన్నారు. కేవలం ఒక్క సినిమా అనుభవమున్న తమిళ దర్శకుడిని నమ్మకం చూస్తుంటే కంటెంట్ ఏదో సాలిడ్ గా రాసుకున్నట్టున్నారు.

# మహేష్ రీల్‌తో మొత్తం మారిపోయింది



నిహారిక.ఎం.. సోషల్ మీడియాను బాగా ఫాలో అయ్యే వాళ్లకు ఈమె పేరును కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇన్‌స్టా రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ఆమె బాగా పాపులర్. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా నిహారిక ఎప్పుడో స్టార్ స్టేటస్ సంపాదించింది. 'మిషన్ ఇంపాజిబుల్' ఇండియా ప్రమోషన్లలో భాగంగా హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రుయిజ్‌తో కలిసి ఆమె వీడియోలు చేయడం విశేషం. అంతకంటే ముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతోనూ ఆమె రెండు ప్రమోషనల్ వీడియోలు చేసింది. ఫారిన్లో ఉంటూ ఇండియాలో భారీగా ఫాలోవర్లను సంపాదించుకుందీ అమ్మాయి. 'మేజర్' సినిమా కోసం మహేష్ బాబుతో కలిసి ఆమె చేసిన ప్రమోషనల్ వీడియో వైరల్ అయింది. అదే తన జీవితంలో అతి పెద్ద మలుపు అంటోంది నిహారిక. మహేష్‌తో అంతకంటే ముందు 'సర్కారు వారి పాట' కోసం కూడా ఒక వీడియో చేశానని.. కానీ 'మేజర్' టైంలో చేసిన వీడియో వైరల్ అయిపోయి తనకు ఇండియాలో ఎక్కడ లేని పాపులారిటీ తెచ్చిపెట్టిందని నిహారిక తెలిపింది. అప్పటిదాకా ఫారిన్లోనే సెటిల్ అవ్వాలి అనుకుంటూ వచ్చిన తాను.. ఈ వీడియో తర్వాత ఇక్కడే కెరీర్‌ను వెతుక్కున్నానని ఆమె చెప్పింది. ఇన్‌స్టా ద్వారా మంచి ఆదాయం, ఫేమ్ రావడంతో తాను ఇండియాలోనే సెటిలైపోయానని ఆమె చెప్పింది. ఈ నెల 16న విడుదల కానున్న 'మిత్ర మండలి'తో నిహారిక టాలీవుడ్లోకి అడుగు పెడుతోంది. ఇప్పటికే ఆమె తమిళంలో 'పెరుసు' అనే సినిమ్మ చేసింది. అది హిట్టయింది. ఐతే దాని కంటే ముందే తాను 'మిత్రమండలి' సైన్ చేశానని.. కానీ ఇందులో పెద్ద కాస్టింగ్ ఉండడంతో వారి డేట్లు సెట్ అయి సినిమా మొదలు కావడంలో కొంత ఆలస్యం జరిగిందని.. అందు వల్ల 'మిత్రమండలి' తన రెండో సినిమా అయిందని నిహారిక చెప్పింది. ఇది క్లీన్ ఎంటర్టైనర్ అని.. అన్ని వర్గాల ప్రేక్షకులూ కడుపుబ్బ నవ్వుకుంటారని ఆమె చెప్పింది.

# దీపావళికి లీడ్ తీసుకునేదెవరు?




కొన్ని నెలలుగా డల్లుగా సాగుతున్న టాలీవుడ్ బాక్సాఫీస్‌కు సెప్టెంబరులో మంచి ఊపే వచ్చింది. అక్టోబరులోనూ 'కాంతార: చాప్టర్-1'తో మంచి ఆరంభమే దక్కింది. ఈ వారం 'శశివదనే' సహా కొన్ని చిన్న సినిమాలు వస్తున్నాయి. వాటికి స్పందన ఎలా ఉంటుందో చూడాలి. ఆ తర్వాతి వారం బాక్సాఫీస్ కళకళలాడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీపావళి ముంగిట వారాంతంలో ఏకంగా నాలుగు సినిమాలు రిలీజవుతుండడం విశేషం. వీటిలో ఏది ఎక్కువ ఓపెనింగ్ తెచ్చుకుంటుంది.. ఏది పెద్ద హిట్ అవుతుంది అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముందుగా 16న 'మిత్రమండలి' సినిమా రిలీజ్ కానుంది. ఇది జాతిరత్నాలు, మ్యాడ్ తరహా బిందాస్ ఎంటర్టైనర్‌లా కనిపిస్తోంది. దీనికి మంచి ఓపెనింగే రావచ్చు. కానీ 'మిత్రమండలి'కి రెండో రోజే గట్టి పోటీ ఎదురు కానుంది. 17న 'తెలుసు కదా', 'డూడ్' రిలీజవుతున్నాయి. 'టిల్లు స్క్వేర్' తర్వాత 'జాక్'తో పెద్ద షాక్ తిన్న సిద్ధు జొన్నలగడ్డ.. 'తెలుసు కదా' మీద మంచి అంచనాలతో ఉన్నాడు. ఈ సినిమా ప్రోమోలు ప్లెజెంట్‌గా కనిపిస్తున్నాయి. మళ్లీ 'కృష్ణ అండ్ హిజ్ లీల' తరహా రొమాంటిక్ ఎంటర్టైనర్‌తో సిద్ధు ప్రేక్షకులను పలకరించబోతున్నట్లు కనిపిస్తోంది. ఈ సినిమాకు యూత్‌లో క్రేజ్ బాగానే ఉంది. కానీ తమిళ సినిమా కదా అని 'డూడ్'ను తక్కువ అంచనా వేస్తే కష్టమే. 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలతో తెలుగు యువతను బాగానే ఆకట్టుకున్నాడు ప్రదీప్ రంగనాథన్. పైగా 'డూడ్'ను నిర్మించింది తెలుగు ప్రొడక్షన్ హౌస్ అయిన 'మైత్రీ మూవీ మేకర్స్'. ఇది 'ప్రేమలు' తర్వాత మామిత బైజు హీరోయిన్‌గా చేసిన సినిమా కూడా కాబట్టి 'డూడ్' తెలుగు చిత్రాలను మించి ఓపెనింగ్ తెచ్చుకుంటే, తొలి రోజు హౌస్ ఫుల్స్‌తో రన్ అయితే ఆశ్చర్యమేమీ లేదు. ఇక దీపావళి రేసులో చివరగా 18న కిరణ్ అబ్బవరం సినిమా 'కే ర్యాంప్' రిలీజ్ కానుంది. 'క'తో మంచి క్రేజ్ సంపాదించుకున్నప్పటికీ.. 'దిల్ రుబా'తో డౌన్ అయ్యాడు కిరణ్. 'కే ర్యాంప్' ప్రోమోలు మంచి స్పందనే తెచ్చుకున్నాయి. యూత్‌కు నచ్చే బోల్డ్ కంటెంట్, కామెడీ సినిమాలో బాగానే ఉన్నట్లున్నాయి. కానీ ఇంత పోటీ మధ్య సాధారణ కంటెంట్ ఉంటే మాత్రం 'కే ర్యాంప్'కు ఇబ్బంది తప్పదు. రేసులో చివరగా రావడం వల్ల దీనికి ఓపెనింగ్స్ మరీ ఎక్కువ ఆశించడానికి వీల్లేదు. ప్రస్తుతానికి ఓపెనింగ్ విషయంలో ప్రధాన పోటీ 'తెలుసు కదా', 'డూడ్' చిత్రాల మధ్యే ఉండొచ్చని అంచనా.

# వెరైటీ పోటీ : మోహన్ లాల్... సుధీర్ బాబు... రష్మిక మందన్న




కొన్ని శుక్రవారాలు డ్రైగా అనిపిస్తే మరికొన్నేమో ఓవర్ కాంపిటేషన్ వల్ల ఏది చూడాలో అర్థం కాని అయోమయాన్ని సృష్టిస్తాయి. ఉదాహరణకు అక్టోబర్ 10 వస్తున్న సినిమాలన్నీ చిన్నవే. దేనికీ హైప్ లేదు. టాక్ వస్తే నిలబడతాయి. లేదంటే లేదు. ఆపై అక్టోబర్ 17 నుంచి 21 మధ్య ఏకంగా ఆరు చెప్పుకోదగ్గ రిలీజులున్నాయి. సిద్ధూ జొన్నలగడ్డ, కిరణ్ అబ్బవరం, ప్రదీప్ రంగనాథన్, ధృవ్ విక్రమ్, రష్మిక మందన్న, ప్రియదర్శి ఇలా నువ్వా నేనానే రేంజ్ లో తలపడుతున్నారు. వీటిలో ఒకటో రెండో రేపు వచ్చి ఉంటే బాక్సాఫీస్ కు కొంచెం ఊపొచ్చేది. కథ ఇక్కడితో అయిపోలేదు. నవంబర్ లోనూ ఇది రిపీటవుతోంది.

వచ్చే నెల మొదటి వారంలో ట్రయాంగిల్ క్లాష్ జరగబోతోంది. మోహన్ లాల్ ప్యాన్ ఇండియా మూవీ 'వృషభ' నవంబర్ 6 ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. నటుడు శ్రీకాంత్ కొడుకు రోషన్ మేక ఇందులో ఒక ప్రధాన పాత్ర పోషించాడు. ఫాంటసీ, డివోషనల్ ఎలిమెంట్స్ తో రూపొందిన వృషభ చాలా కాలంగా నిర్మాణంలో ఉంది. విఎఫ్ఎక్స్ కు పెద్ద పీఠ వేశారు. సుధీర్ బాబు 'జటాధర' ఒకరోజు ఆలస్యంగా నవంబర్ 7 రానుంది. సోనాక్షి సిన్హా హీరోయిన్ గా నటించిన ఈ మూవీ కూడా మిరాయ్, కాంతార తరహాలో దైవానికి సంబంధించిన ఎలిమెంట్స్ తోనే రూపొందింది. బడ్జెట్ ఎక్కువే పెట్టారు.

వీటితో పాటు రష్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7నే రానుంది. చిలసౌ, మన్మథుడు 2 ఫేమ్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ లవ్ థ్రిల్లర్ లో ఎవటూ టచ్ చేయని పాయింట్ ఉంటుందని మేకర్స్ ఊరిస్తున్నారు. ఇక్కడ చెప్పిన మూడు సినిమాలకూ విపరీతమైన బజ్ లేదు. పబ్లిసిటీతో దాన్ని సృష్టించాలి. దానికి ప్రమోషన్లు కీలకం కాబోతున్నాయి. టాలీవుడ్ వరకు చూసుకుంటే ఇవి స్టార్స్ ఉన్న కంటెంట్స్ కాదు కాబట్టి మార్కెటింగ్ ద్వారానే ఓపెనింగ్స్ సాధించాలి. ఆపై తీర్పు ప్రేక్షకుల చేతిలో ఉండబోతోంది. మరి ఈ ముక్కోణపు పోటీలో ఎవరు గెలుస్తారో తెలియాలంటే ఇంకో నెల ఆగాల్సిందే.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com